1 St Year
Happy Work Anniversary.

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 48 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 8 మార్చి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 8 Marchi 2025 PAGES : 8 PRICE : 5/-



షణ్ముఖ
RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

1St Year — Happy Work Anniversary.

Good for Health — Best for Readers — THE POWER OF PEN RK

సంపుటి : 2 సంచిక : 48 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 8 మార్చి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sutarday 8 Marchi 2025 PAGES : 8 PRICE : 5/-

## వివేకా హత్యకేసులో సాక్షి రంగన్న మృతిపై

# అనుమానాలు

- వాచ్ మన్ రంగన్న మృతిపై అనుమానాలు
- వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు
- వివేకా హత్య కేసులో ప్రత్యక్ష సాక్షిగా ఉన్న వాచ్ మన్ రంగన్న
- ఊపిరితిత్తుల వ్యాధితో తన భర్త మరణించాడని రంగన్న భార్య వెల్లడి
- ఇవాళ కేబినెట్ భేటీ అనంతరం, రంగన్న మృతిపై మంత్రివర్గంలో చర్చ
- గతంలో పరిటాల హత్య కేసులోనూ సాక్షులు ఇలాగే మరణిస్తూ వచ్చారన్న చంద్రబాబు
- మంత్రి వర్గ సమావేశంలో చర్చ అనంతరం సీఎం చంద్రబాబు



**అమరావతి**

మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో సాక్షి, ఆయన ఇంటి వాచ్‌మెన్ రంగన్న మృతిపై అనుమానాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. మంత్రివర్గ సమావేశం అనంతరం మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో ప్రత్యక్ష సాక్షి వాచ్‌మెన్ రంగన్న మృతిపై సుదీర్ఘ చర్చ జరిగింది. వివేకా హత్యకేసుసాక్షులు ఒక్కొక్కరుగా చనిపోతున్న అంశంపై దాదాపు గంటపాటు చర్చ జరిగింది. రంగన్నను పోలీసులే చంపారంటూ తొలుత వార్తలు రావడంపై మంత్రివర్గంలో అనుమానాలు వ్యక్తమయ్యాయి. వాచ్‌మెన్ మతి వెనుక ఉన్న అనుమానాలను డీజీపీ హరీష్ కుమార్ గుప్త మంత్రులకు వివరించారు. అనుమానాస్పద మృతేనని పోలీసుల విచారణలోనూ నిర్ధరణ అయిందన్నారు. ఈ సందర్భంగా సీఎం స్పందిస్తూ.. జగన్ కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాలని పదేపదే చెబుతూ వస్తున్నానని గుర్తు చేశారు. పరిటాల రవి హత్యకేసులోనూ సాక్షులు ఇలానే చనిపోతూ వచ్చారని పేర్కొన్నారు. వివేకా హత్య రోజున జగన్, భారతిని పులివెందులకు తీసుకొచ్చిన డ్రైవర్ మతిపై కూడా చర్చ జరిగింది. వివేకా హత్యకేసుకు - మిగతా3లో



## ఏపీలో భారీ పెట్టుబడులకు

# టాటా పవర్ ఆసక్తి

- మంత్రి నారా లోకేశ్ సమక్షంలో టాటా పవర్, ఏపీ ప్రభుత్వం మధ్య ఎంవోయూ
- ఒప్పందంపై సంతకాలు చేసిన ఏపీ ప్రభుత్వ ఉన్నతాధికారులు, టాటా పవర్ ప్రతినిధులు
- రాష్ట్రానికి రానున్న రూ.49 వేల కోట్ల పెట్టుబడులు
- చంద్రబాబు విజన్ కు అనుగుణంగా ఎంవోయూ చేసుకున్నామన్న లోకేశ్

**అమరావతి**

టాటా పవర్ అనుబంధ సంస్థ టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల అభివృద్ధికి సహకా రం, కొత్త అవకాశాలను అన్వేషణకు ఏపీ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. నేడు రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో టాటా రెన్యువబుల్ ఎనర్జీ, ఏపీ ప్రభుత్వ ప్రతినిధులు ఎంవోయూపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం - మిగతా3లో

## డీలిమిటేషన్‌పై రాజుకుంటున్న నిప్పు



- ఏడు రాష్ట్రాల సీఎంలకు తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ లేఖ
- డీలిమిటేషన్ అంశంపై దక్షిణాది రాష్ట్రాల్లో అసంతృప్తి
- ఇప్పటికే బాహాటంగా వ్యతిరేకిస్తున్న స్టాలిన్
- డీలిమిటేషన్ కు వ్యతిరేకంగా తమతో కలిసి పోరాడాలని ఆయా రాష్ట్రాలకు పిలుపు
- ఈ నెల 22న చెన్నైలో జాయింట్ యాక్షన్ సమావేశం
- వైసీపీ, బీఆర్ఎస్‌లకు కూడా ఆహ్వానం



## చేనేత సొసైటీల అవకతవలపై విచారణ

### రూ.120 కోట్లతో ఎన్ఆర్ఎల్ఎం పథకం అమలు

### అసెంబ్లీలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత

**అమరావతి**

అనంతపురం చేనేత సహకార సంఘాల్లో చోటుచేసుకున్న అవకతవకలపై ప్రభుత్వం విచారణ చేపట్టిందని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. రాష్ట్రంలో చేనేతలు అభివద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. గురువారం ఏపీ అసెంబ్లీలో చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై సభ్యులు అడిగిని ప్రశ్నలకు మంత్రి సవిత సమాధానమిచ్చారు. చేనేతల అభివద్ధికి 2014%-%19 నాటి పథకాలను మరోసారి అమలు చేయనున్నట్లు తెలిపారు. నేషనల్ రూరల్ లైవ్లీ మిషన్ లో భాగంగా - మిగతా3లో

# పవన్‌కు అవగాహన లేదు

- కూటమి నుంచి బయటకు రావాలి: బొత్స
- శాసనమండలి వేదికగా వాస్తవాలను వివరిస్తుంటే టీడీపీ వాళ్లు జీర్ణించుకోలేకపోతున్నారు
- ఎన్నికల ముందు చంద్రబాబు సంపద సృష్టిస్తామన్నారు కదా?. మరి ఇప్పుడు ఏమైంది మీ సంపద సృష్టి
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు అస్సలు అవగాహన లేదు
- ప్రతిపక్ష హోదా మా హక్కు. సంఖ్యాపరంగా తమకే సీట్లు ఎక్కువ వచ్చాయని పవన్ అంటున్నారు
- మాకు ప్రతిపక్ష హోదా ఇవ్వనప్పుడు.. పవన్ కూటమి నుంచి బయటికి రావాలి



**అమరావతి**

ఏపీ శాసనమండలి వేదికగా వాస్తవాలను వివరిస్తుంటే టీడీపీ వాళ్లు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు ప్రతిపక్ష నాయకులు బొత్స సత్యనారాయణ. ఎన్నికల ముందు చంద్రబాబు సంపద సృష్టిస్తామన్నారు కదా?. మరి ఇప్పుడు ఏమైంది మీ సంపద సృష్టి అని ప్రశ్నించారు. ఇదే సమయంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు అస్సలు అవగాహన లేదు. ప్రతిపక్ష హోదా మా హక్కు. సంఖ్యాపరంగా తమకే సీట్లు ఎక్కువ వచ్చాయని పవన్ అంటున్నారు. మాకు ప్రతిపక్ష హోదా ఇవ్వనప్పుడు.. పవన్ కూటమి నుంచి బయటికి రావాలి.. అని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్సీ బొత్స మాట్లాడుతూ.. బడ్జెట్ ప్రసంగంపై నేను మాట్లాడాను. మేము ప్రజల తరఫున మాట్లాడుతున్నాం. ప్రజల కోసం ప్రశ్నించాల్సిన బాధ్యత మాపై ఉంది కాబట్టే నిలదీస్తున్నాం. - మిగతా3లో



## ఒడిశా అసెంబ్లీలో రచ్చ

- బీజూ పట్నాయక్‌కు అగౌరవంపై బీజేడీ ఆగ్రహం
- బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు
- బీజూ పట్నాయక్ విగ్రహం వద్ద బీజేడీ ఎమ్మెల్యేలు నిరసన
- అలాగే బీజేపీ పాలనలో మహిళలకు భద్రత లోపించినట్లు కాంగ్రెస్ సభ్యులు ఆరోపణ

# మూడు నెలల్లోనే స్పష్టత

- టీడీఆర్ బాండ్లపై మంత్రి నారాయణ
- బాండ్ల అక్రమాలపై విజిలెన్స్, సీఐడీ విచారణ
- నివేదిక రాగానే బాధ్యులపై చర్యలు తీసుకుంటాం
- గత ప్రభుత్వంలో టీడీఆర్ బాండ్లలో భారీగా అవకతవకలు
- ప్రస్తుతం రాష్ట్రంలో 965 టీడీఆర్‌లు, విశాఖలో 266 టీడీఆర్‌లు పెండింగ్‌లో ఉన్నాయి



**అమరావతి**

విశాఖలో టీడీఆర్ బాండ్ల అక్రమాలపై విజిలెన్స్, సీఐడీ విచారణ జరుగుతోందని.. నివేదిక రాగానే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని మంత్రి నారాయణ తెలిపారు. శుక్రవారం ఏపీ శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో టీడీఆర్ బాండ్లపై సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. గత ప్రభుత్వంలో టీడీఆర్ బాండ్లలో భారీగా అవకతవకలు జరిగాయని.. ఒక్క విశాఖలోనే కాదు తణుకు, తిరుపతిలో కూడా అక్రమాలు చేశారని చెప్పారు. తణుకులో రూ.63.24 కోట్ల విలువ ఉన్న చోట రూ.754 కోట్లకు బాండ్లు జారీ చేశారని తెలిపారు. రూరల్ ఏరియాలో భూమి తీసుకుని పట్టణంలో ఉన్న ఇంటి వాల్యూతో బాండ్లు ఇచ్చారన్నారు. తిరుపతిలో రూ.170.99 కోట్లకు 29 బాండ్లు జారీ చేశారని అన్నారు. గత ప్రభుత్వంలో అక్రమాలు - మిగతా3లో

# పవన్‌కు అవగాహన లేదు..

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో 18 ఏళ్లు నిండిన మహిళలకు రూ.1500 ఇస్తామన్నారు. బడ్జెట్‌లో ఆ ప్రస్తావనే లేదు. ఉచిత బస్సు పథకానికి సంబంధించి కూడా బడ్జెట్‌లో ప్రస్తావన లేదు. ఎన్నికల ముందు చంద్రబాబు సంపద సృష్టిస్తామన్నారు కదా?. మరి ఇప్పుడు ఏమైంది మీ సంపద సృష్టి?. ఎన్నికల సమయంలో కూటమి ఇచ్చిన హామీలపైనే మేము ప్రశ్నిస్తున్నాం.

**సూపర్ సిక్స్ నిధులేవి..**

రూ.322 కోట్ల బడ్జెట్ లోటు, విధ్వంసం అనే పదంపైన నేను అసెంబ్లీలో మాట్లాడాను. విద్యుత్ చార్జీలు పెంచమని, ట్రూ అఫ్ చార్జీలు వేయమని చెప్పారని తప్పులు మాట్లాడితే మాట్లాడానని చెప్పం. రూ.2400 కోట్లు ఉపాధి హామీ పథకం నిధుల బకాయిలు గురించి చెప్పం. వాస్తవాలు తట్టుకోలేకపోతున్నారు. సూపర్ సిక్స్ అమలు చేస్తామని అధికారంలోకి వచ్చారు. ప్రస్తుతం ఇస్తున్న పథకాల కంటే ఎక్కువ ఇవ్వలేమని మా నాయకుడు వైఎస్ జగన్ ముందే చెప్పారు. ప్రస్తుతానికి సూపర్ సిక్స్‌లో ఒక్కటి అమలు చేస్తున్నారు. తల్లికి వందనంకి 9400 పెట్టి.. డిమాండ్‌లో 8200 కోట్లు చూపించారు.. మరి మిగిలింది ఎక్కడ నుండి తెస్తారు. రైతు భరోసాకి 20వేల రూపాయలు కేంద్రం ప్రభుత్వంతో సంబంధం లేకుండా ఇస్తామని చెప్పారు.. అలా చూసినా 6300 కోట్లు కేటాయించారు.. కావాల్సింది 7500 కోట్లు. 4 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు.. అడిగితే ఉద్యోగాలు వస్తున్నాయని చెప్పారు. నిరుద్యోగ భృతి ఊసే బడ్జెట్ లేదు.. ఆడబిడ్డ నిధి లేదు. 50 ఏళ్లకు పెన్షన్ లేదు. బుల్డోజర్ ప్రభుత్వం.. మాట్లాడితే లాక్కొని వెళ్ళిపోతున్నారు. మహిళలకు ఉచిత బస్సు పెడితే ప్రభుత్వానికి 30 శాతం మాత్రమే భారం.. అది కూడా పెట్టలేకపోయారు.

**కూటమిపై ఎమ్మెల్సీ బొత్స ఆగ్రహం**



**అప్పులే సంపద సృష్టి..**

చిత్తశుద్ధి, కమిట్మెంట్, చేద్దామనే ఉద్దేశ్యం కూడా లేదు. 93వేల కోట్లు 10 నెలల కాలంలో అప్పులు చేశారు.. మార్క్‌ఫెడ్ నుండి 13వేల కోట్లు అప్పులు చేశారు. సత్యదూరమైన మాటలు, కించపరిచే మాటలు, ఏం మాట్లాడకపోయిన మధ్యలో ఇబ్బంది పెడుతూనే ఉన్నారు. 25వేల కోట్లు బకాయిలు, ఐఆర్, పీఆర్సీ ఇస్తామని చెప్పారు.. ఒక్కటీ అమలు చేయలేదు. జీతాలు కూడా ఒకటో తేదీన పడడం లేదు. సంపద సృష్టి చేస్తామని ఎక్కడ చేస్తున్నారు. చెత్తపన్ను రద్దు చేశారు.. కానీ చెత్త ఎత్తడం లేదు. 80 వేల టన్నులు చెత్త పేరుకుపోయింది. రైతుల సమస్యలపై మాట్లాడితే భరించే పరిస్థితి లేదు. కూటమి సభ్యుల మాదిరిగా అనుకూలంగా మాట్లాడాలి.. భజన చేయాలి అనుకొంటున్నారు. సభలో జరిగిన తీరును ఖండిస్తున్నాం. ప్రజలకు వాస్తవాలు తెలియజేయడానికి మేము ఉండాలి. కోటి 15లక్షల లబ్ధిదారులు ఉంటే 85 లక్షల మందికి కేటాయించారు. వాళ్ళు చెప్పిన అప్పులు అన్ని కూడా కూటమి ప్రభుత్వం లో చేసిందే. మా ప్రభుత్వ హయంలో 59వేల కోట్లు అత్యధికంగా చేసింది. పది నెలల కాలంలో లక్ష కోట్లు అప్పులు చేశారు. మేము విధ్వంసం చేస్తే అప్పు ఎలా పుట్టింది?. ప్రజల తరపున మేము ప్రశ్నిస్తూనే ఉంటాం.. ఎన్నికల సమయంలో కూటమి ఇచ్చిన హామీలపైనే మేము ప్రశ్నిస్తున్నాం' అని తెలిపారు.

# కమలం గూటికి విజయసాయిరెడ్డి


**విశాఖపట్టణం :** మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి వైసీపీతో పాటు తన ఎంపీ పదవికి కూడా హఠాత్తుగా రాజీనామా చేశారు. ఇక తాను రాజకీయాలకు దూరమని హార్టికల్చర్ చేసుకుంటానని ప్రకటించారు. అన్నట్లుగానే ఆయన రాజీనామా చేసి కొన్నాళ్లు కనిపించకుండా పోయారు. ఈ మధ్యలో ఆయన కొన్ని రహస్య సమావేశాలు నిర్వహించారు. కానీ వివరాలు బయటకు రాలేదు. ఇటీవల హైదరాబాద్ వచ్చిన ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్‌ను కూడా కలిశారు. కంది ఐఐటీకి వచ్చిన ఆయనకు ప్రోటోకాల్ లేకపోయినా ఆయన వద్దకు వెళ్లి మరీ ఆహ్వానించడం చాలా మందిని ఆశ్చర్యపరిచింది. ఆయనకు ఎందుకు అవకాశం వచ్చిందో మెల్లగా కన్ని విషయాలు వెలుగులోకి వస్తున్నాయని రాజకీయవర్గాలు చెబుతున్నాయి. విజయసాయిరెడ్డి రాజకీయాలకు శాశ్వతంగా దూరం కాలేదు. ఆయన కొంత విరామం తీసుకోవాలనుకున్నారు. ముఖ్యంగా వైసీపీకి రాజీనామా చేసిన వెంటనే మరో పార్టీలో చేరితే అనేక ప్రశ్నలు వస్తాయని అందుకే కొంత కాలం విశ్రాంతి తీసుకోవాలని అనుకున్నారు. భారతీయ జనతా పార్టీలో చేరేందుకు అన్నీ మాట్లాడుకున్న తర్వాతనే రాజీనామా చేశారని ప్రస్తుతం ఓ క్లారిటీ వచ్చిందని అంటున్నారు. ఆయన బయటకు



కనిపించకపోయినా..తెలియకపోయినా బీజేపీ పెద్దలతో నిరంతరం టచ్ లో ఉంటున్నట్లుగా తెలుస్తోంది. తాను రాజీనామా చేసిన రాజ్యసభ సీటును మళ్లీ ఆయన కోరుకోవడడం లేదు. పదవి లేకపోయినా పర్వాలేదు ఆయన బీజేపీలో చేరాలనుకుంటున్నారు. అందుకే తను రాజీనామా చేసిన స్థానంలో ఉపఎన్నిక జరిగిన వెంటనే ఆయన బీజేపీలో చేరేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటారని చెబుతున్నారు.ఇప్పటి వరకూ ఉన్న విశ్వసనీయ సమాచారం మేరకు జూన్ లేదా జూలై నెలల్లో బీజేపీ తీర్థాన్ని పుచ్చుకునేందుకు విజయసాయిరెడ్డి రెడీ అయ్యారని అంటున్నారు. బీజేపీ పెద్దలు కూడా ఈ అంశంపై సానుకూలంగా ఉన్నారని.. అలా డీల్ మాట్లాడుకున్నందునే రాజీనామా చేశారని అంటున్నారు. అయితే విజయసాయిరెడ్డిని పార్టీలో చేర్చుకోవడంపై కూటమి పార్టీలు ఎలా స్పందిస్తాయన్నది ఆసక్తికరంగా మారింది. ఆయన తన పదవికి రాజీనామా చేసినప్పుడు టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ గురించి చాలా పద్దతిగా మాట్లాడారు. వారిపై తాను చేసిన వ్యాఖ్యలు కేవలం రాజకీయాల్లో భాగంగా చేసినవే తప్ప.. వ్యక్తిగతంగా తనకు వారితో మంచి సంబంధాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. విజయసాయిరెడ్డిపై అనేక కేసులు ఉన్నాయి. జగన్ అక్రమాస్తుల కేసుల్లో ఆయన ఏ2గా ఉన్నారు. అలాగే కాకినాడ పోర్టును బెదిరించి రాయించుకున్నారన్న కేసుల్లోనూ ఇటీవల ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. ఇంకా అనేక స్కాముల్లో ఆయన పేరు ఉందని ప్రచారం జరుగుతున్న సమయంలోఆయన వైసీపీకి గుడ్ బై చెప్పారు. ఇప్పుడు బీజేపీలోనే చేరాలనుకుంటున్నారు. ఆయనను చేర్చుకుంటారా లేదా అన్నదానిపై ఇంకా క్లారిటీ రావాల్సి ఉంది.

# అమరావతి అప్పులకు లైన్ క్లియర్

**విజయవాడ :** రాజధాని నిర్మాణానికి సేకరించిన భూముల్ని విక్రయించడం ద్వారా నిధులు సమీకరిస్తామని, ప్రజలపై ఎలాంటి భారాలు మోపమని ఏపీ మంత్రి నారాయణ స్పష్టం చేశారు. అమరావతి నిర్మాణంపై వైసీపీ అధ్యక్షుడు జగన్ వ్యాఖ్యల్ని నారాయణ ఖండించారు. మరోవైపు అమరావతి రుణాలకు లైన్ క్లియర్ అయ్యింది.అమరావతిలో ల్యాండ్ పూలింగ్ ద్వారా తీసుకున్న భూములలో కొంత మేర అమ్మడం ద్వారా రాజధానిని నిర్మిస్తామని మంత్రి నారాయణ వివరించారు. మరోవైపు అమరావతి రుణాల మంజూరులో ఎదురవుతోన్న సాంకేతిక సమస్యలను అధిగమించినట్టు సిఆర్‌డిఏ ప్రకటించింది. రాజధాని అప్పులపై ఆర్థిక సంస్థలు సంతృప్తి చెందినట్టు సీఆర్‌డిఏ కమిషనర్ కన్నబాబు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరం అమరావతి నిర్మాణం కోసం ప్రజలపై ఒక్క రూపాయి కూడా భారం వేసేది లేదని చెప్పారు. అమరావతిపై మాజీ ముఖ్యమంత్రి జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి నారాయణ నెల్లూరులో మీడియాతో మాట్లాడారుఅమరావతి రాజధాని నిర్మాణానికి హడ్కో, ప్రపంచ బ్యాంకు, ఏడిబి తో పాటు జర్మనీ బ్యాంకు నుంచి రుణాలు సేకరిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాజధానిపై ప్రతిపక్షాల మాటలు వినవద్దని, నమ్మవద్దని ప్రజలకు సూచించారు.



రాజధాని అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ఉండాలని సీఎం భావిస్తున్నారని, అందుకు అనుగుణంగా పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నమని చెప్పారు.రాష్ట్ర బడ్జెట్ లో అమరావతికి 6 వేల కోట్లు కేటాయించారని, అవసరమైతే ఇంకా నిధులు ఇస్తామని ముఖ్యమంత్రి చెప్పినట్లు మంత్రి వివరించారు. రాజధాని విషయంలో పారదర్శకంగా ఉంటామని, ఎలాంటి అవకతవకలు ఉండవని మరోసారి స్పష్టం చేశారు.నాఖీ రేట్ల ప్రకారం మాత్రమే టెండర్లు పిలిచి నిర్మాణాలు చేస్తున్నామని, గత ప్రభుత్వం మాదిరిగా నిధులు పక్క దారి పట్టించడం లేదని చెప్పారు. 217 చ.కి.మీ పరిధిలో పరిధిలో అంతర్జాతీయ ప్రమాణాలతో 5 వేల ఎకరాల్లో రాజధాని నిర్మాణం జరుగుతుందన్నారు.

50 వేల కోట్ల పనులకు టెండర్ల ప్రక్రియ కొనసాగుతుందని మంత్రి నారాయణ చెప్పారు. అమరావతిలో 1000 నుంచి 1200 ఎకరాల్లో అంతర్జాతీయ యూనివర్సిటీలు, పాఠశాలలు, పలు సంస్థలకు భూములు కేటాయించినట్లు మంత్రి నారాయణ తెలిపారు.అమరావతి నిర్మాణానికి ప్రపంచ ఆర్థిక సంస్థలు ఇప్పటికే రుణాలను మంజూరు చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేశాయి. పలు అంతర్జాతీయ సంస్థలతో పాటు హడ్కో కూడా భారీగా రుణాలను ఇచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. ఈ క్రమంలో రాజధాని నిర్మాణం, రాజకీయ అభ్యంతరాలపై రుణాలను మంజూరు చేసే సంస్థలకు పలువురు ఫిర్యాదు చేశారు. అమరావతి నిర్మాణంపై రాజకీయంగా ఏకాభిప్రాయం లేదని ఫిర్యాదు చేయడంతో నిధుల విడుదలలో జాప్యం జరిగింది. డిసెంబర్ నాటికి రుణాలకు సంబంధించిన నిధులు విడుదల కావాల్సి ఉండగా అందులో జాప్యం జరిగింది.ఙ మంజూరులో జరుగుతున్న జాప్యంపై సిఆర్‌డిఏ కమిషనర్ కన్నబాబు వివరణ ఇచ్చారు. రుణాల మంజూరుపై వ్యక్తమైన అభ్యంతరాలకు వివరణ ఇచ్చినట్టు స్పష్టం చేశారు. అయా సంస్థల ప్రతినిధులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సంతృప్తి వ్యక్తం చేశారని వివరించారు. రుణాల విడుదలకు సంబంధించిన ప్రక్రియ కొలిక్కి వచ్చిందని బ్యాంకు ఖాతాలు కూడా సిద్ధమైనట్టు తెలిపారు. రుణ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేవని కన్నబాబు వివరించారు.

## చేనేత సొసైటీల అవకతవలపై విచారణ

-మొదటిపేజీ తరువాయి

సెర్ప్ ఆధ్వర్యంలో రూ.120 కోట్లతో నేతన్నలకు పని కల్పించడంతో పాటు ఆర్థికాభివద్ధిని కల్పించనున్నామన్నారు. ఈ పథకాన్ని శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఎన్‌హెచ్‌డీసీ పథకం ద్వారా 15 శాతం సబ్సిడీతో నూలు సరఫరా చేస్తున్నామన్నారు. 50 ఏళ్లు నిండిన చేనేతలకు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచి పెన్షన్లు పెంచామన్నారు. త్రిఫ్ట్ పథకం కింద రూ.5 కోట్లు విడుదల చేసినట్లు వెల్లడించారు. చేనేతలకు 200 యూనిట్లు, పవర్ లూమ్ చేనేతలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ అందించనున్నామని, ఇందుకోసం బడ్జెట్ లో రూ.200 కోట్లు కేటాయించామని తెలిపారు. 2024%–%25లో రూ.10.44 కోట్లతో పది క్లస్టర్లను ఏర్పాటు చేశామన్నారు. త్రిఫ్ట్, ముద్రా పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ప్రస్తుత బడ్జెట్ లో చేనేతలకు రూ.138 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు.

## ఏపీలో భారీ పెట్టుబడులకు టాటా పవర్ ఆసక్తి




-మొదటిపేజీ తరువాయి

ద్వారా సుమారు రూ.49 వేల కోట్ల రూపాయల మేర పెట్టుబడులు రానున్నాయి. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ లక్ష్యాలను చేరుకునేందుకు ట్రాన్సఫార్మేషన్ ను వేగవంతం చేయాలన్న సీఎం చంద్రబాబు నాయుడు విజన్ కు అనుగుణంగా ఈ ఒప్పందం చేసుకున్నట్లు చెప్పారు. టాటా రెన్యువబుల్ ఎనర్జీ లిమిటెడ్ సీఈవో, మేనేజింగ్ డైరెక్టర్ దీపేష్ నందా మాట్లాడుతూ పునరుత్పాదక ఇంధన రంగంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టాటా రెన్యువబుల్ ఎనర్జీ సీఎఫ్ఓ అమిత్ మిమానీ, గ్రూప్ హెడ్ (ప్లానింగ్ రెన్యువబుల్స్) తాహేర్ లోకానంద్ వాలా, లీడ్ (స్ట్రాటజీ) గరిమా చౌదరి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఏపీ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ విజయానంద్, %చీ=జుణజూా% ఎండీ కమలాకర్ బాబు, జనరల్ మేనేజర్ కె. శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మూడు నెలల్లోనే స్పష్టత

-మొదటిపేజీ తరువాయి

జరగడంతో తాము వచ్చిన తర్వాత ఐదు నెలలు బాండ్లు జారీ నిలిపివేశామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 965 టీడీఆర్‌లు, విశాఖలో 266 టీడీఆర్‌లు పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించారు. మూడు నెలల్లోగా టీడీఆర్ బాండ్ల అక్రమాలపై పూర్తి స్పష్టత ఇస్తామని మంత్రి పేర్కొన్నారు.

**రాజీవ్ స్వగృహ ప్రాజెక్టులపై సమాధానం**

అలాగే రాష్ట్రంలో రాజీవ్ స్వగృహ కింద చేపట్టిన ప్రాజెక్టులపై అసెంబ్లీలో మంత్రి నారాయణ సమాధానం ఇచ్చారు. 2007లో ఎంఐజీ ఇళ్లు అభివృద్ధి చేసేలా రాజీవ్ స్వగృహ ప్రాజెక్ట్ తీసుకొచ్చామన్నారు. అనంతపురం, కర్నూలులో ప్రాజెక్ట్ పూర్తి అయిందని... మిగిలిన చోట్ల పెండింగ్‌లో ఉందన్నారు. మొత్తం 571.69 ఎకరాల్లో ఈ ప్రాజెక్ట్ కొనసాగుతోందని తెలిపారు. ధరల విషయంలో మంత్రి వర్గ ఉపసంఘం పలు ప్రతిపాదనలు ఇచ్చిందన్నారు. అయితే పెండింగ్‌లో ఉన్న ఇళ్లను రద్దు చేయాలంటే న్యాయపరమైన సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రాజెక్ట్ అమల్లో ఉన్న నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో చర్చించి ఎలా ముందుకెళ్లాలని నిర్ణయం తీసుకుంటామని మంత్రి నారాయణ వెల్లడించారు.

## వివేకా హత్యకేసులో సాక్షి రంగన్న మృతిపై అనుమానాలు

-మొదటిపేజీ తరువాయి

సంబంధించి ఇప్పటివరకు ఏడుగురు సాక్షులు చనిపోయారని సమావేశంలో చర్చకు వచ్చింది. వివేకా హత్య కేసులో ప్రత్యక్ష సాక్షిగా ఉన్న వాచ్ మన్ రంగన్న మృతి చెందడం చర్చనీయాంశంగా మారింది. రంగన్న ఊపిరితిత్తుల వ్యాధితో మరణించాడని ఆయన భార్య చెబుతున్నప్పటికీ, పలు వైపుల నుంచి అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా, ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా రంగన్న మృతిపై అనుమానాలు వ్యక్తం చేశారు.

ఇవాళ ఏపీ కేబినెట్ భేటీ అనంతరం వాచ్ మన్ రంగన్న మృతిపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... గతంలో పరిటాల రవి హత్య కేసులోనూ సాక్షులు ఇదే విధంగా మరణిస్తూ వచ్చారని... ఇప్పుడు వివేకా హత్య కేసులో అలాంటి పరిణామాలే కనిపిస్తున్నాయని వ్యాఖ్యానించారు. కాగా, వివేకా హత్య జరిగినప్పుడు జగన్, వైఎస్ భారతిలను కారులో హైదరాబాద్ నుంచి తీసుకువచ్చిన డ్రైవర్ అనుమానాస్పద స్థితిలో మరణించాడన్న విషయం, వివేకా హత్య గురించి కారులో జగన్, భారతి మాట్లాడుకున్న మాటలను ఆ డ్రైవర్ విన్నాడని, ఆ తర్వాత అనుమానాస్పదంగా మృతి చెందాడంటూ గతంలో జరిగిన ప్రచారంపైనా ఈ సమావేశంలో చర్చ జరిగింది. వివేకా వ్యవహారానికి సంబంధించి ఇప్పటిదాకా ఏడుగురు మరణించారని కూడా చర్చ జరిగింది. దీనిపై చంద్రబాబు స్పందిస్తూ... జగన్ కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాలని తాను అనేకసార్లు చెబుతున్నానని గుర్తుచేశారు. కాగా, వాచ్ మన్ రంగన్న మృతి వెనుక పోలీసుల హస్తం ఉందంటూ వచ్చిన వార్తలపై డీజీపీ స్పందించారు. డీజీపీ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, రంగన్న మృతిలో అనుమానాలు ఉన్న మాట నిజమేనని, పోలీసుల విచారణలోనూ ఆ విషయం స్పష్టమైందని అన్నారు.

## పదవుల కోసం పాకులాట..?

**విజయవాడ ా:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఇప్పటికైనా పదవుల కోసం పాకులాడుకుండా ప్రజాసమస్యలను పట్టించుకోవడం మేలు. కేవలం ప్రతిపక్ష హోదా కోసం పట్టుపట్టకుండా జనం బాట పడితే మేలంటున్నారు. గత ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారు. ఇప్పుడు అసెంబ్లీకి పోనంటున్నారు. తనకు ప్రతిపక్ష హోదా ఇస్తే తప్ప రానుంటున్నారు. ఎవరి మీద అలక? జనం మీదనా? లేక ప్రతిపక్ష హోదా ఇవ్వని అధికార పార్టీ మీదనా? అన్నది ప్రజలు ఆలోచించుకునే అవకాశముంది. ఎన్నికలు ముగిసి ఏడాదవుతుంది. బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నాయి. తనకు ప్రతిపక్ష హోదా ఇవ్వకపోతే తాను అసెంబ్లీకి రానంటూ జగన్ మొండి కేసి కూర్చుకున్నారు. అనర్హత వేటు పడుతుందని ఒక రోజు వెళ్లి రావడం మిగిలిన రోజుల్లో సభకు డుమ్మా కొట్టడం జగన్ కు అలవాటుగా మారింది. అయితే ముఖ్యమంత్రిగా ఉంటే తప్ప సభకు వెళ్లరా? లేకపోతే ప్రతిపక్ష హోదా ఇస్తే తప్ప సమావేశాల్లో పాల్గొనరా? ప్రజా సమస్యల కంటే పదవులపైనే జగన్ ఎక్కువ మక్కువ చూపుతున్నారన్న అభిప్రాయం ప్రజల్లో కలిగేందుకు ఎక్కువ అవకాశముంది. ప్రతిపక్ష హోదా ఉంటే అసెంబ్లీలో ఎక్కువ సమయం మాట్లాడే అవకాశం ఇస్తారన్నది జగన్ వాదన. అలా మాట్లాడకుండా అధికార పార్టీ జగన్ ను అడ్డుకుంటే అది ఆయనకే సానుభూతి కలుగుతుంది. మాట్లాడేందుకు తగిన సమయం ఇవ్వకపోతే అప్పుడే వాకౌట్ చేసి బయటకు వచ్చి మీడియా సమావేశం పెట్టొచ్చు... కానీ జగన్ అలా చేయడం లేదు. ప్రతిపక్ష హోదా ఇవ్వకపోతే తాను రానుంటూ చిన్నపిల్లాడు మంకు పట్టునట్లు వ్యవహరిస్తుండటం కూడా చూసే వారికి ఇబ్బందికరంగా ఉంది. సభలో ఏదైనా అవమానం జరిగితే సభ నుంచి శపథం చేసి బయటకు రావచ్చు. కానీ పదవి ఇవ్వడం లేదంటూ తాను పోనంటూ మొరాయించడం జగన్ ఆలోచన ఎటు వెళుతుందన్నదానికి మాత్రం వైసీపీ నేతలకే అర్థం కావడం లేదు

వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 08.03.25 శనివారం



## వైపాలెం పోలీస్ స్టేషన్‌లో రెవెన్యూ డిప్యూటీ తహసీల్దార్‌పై ఫిర్యాదు

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, మార్చి 7)

ప్రజా సేవకులైన ప్రభుత్వ ఉద్యోగి ప్రజలకు సేవ చేయకుండా అనవసరంగా ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిప్పుతూ ఇబ్బందులను గురిచేస్తూ తనను పరుష పదజాలంతో దూషించి దురుసుగా ప్రవర్తించిన యర్రగొండపాలెం డిప్యూటీ తహసీల్దార్ నలగాటి మల్లికార్జున నాయుడు, అతని తమ్ముడు నలగాటి ఆత్మనంద సత్యనారాయణ నాయుడుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పౌర సమాచార అధికారి శ్రీకంఠపు నారాయణ చార్యులు స్థానిక పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఫిర్యాదు చేశారు.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు

ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

బందోబస్తు సమర్థవంతంగా నిర్వర్తించేందుకు

పోలీసు అధికారులు, సిబ్బందికి బ్రీఫింగ్ నిర్వహించిన జిల్లా ఎస్పీ

ముఖ్యమంత్రి కాన్వాయ్ ట్రైల్ రన్ నిర్వహించిన జిల్లా ఎస్పీ

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మార్చి 7)





అంతర్జాతీయ మహిళల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 8వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్కాపురం విచ్చేయుచున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ బందోబస్తు విధులలో పాల్గొనబోయే పోలీసు అధికారులు, సిబ్బందితో శుక్రవారం మార్కాపురంలోని సౌజన్య కల్యాణ మండపంలో బ్రీఫింగ్ సమావేశాన్ని నిర్వహించి బందోబస్తు విధులపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం ప్రారంభం నుండి ముగిసింత వరకు బందోబస్తు విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ అన్నారు. ఈ సమావేశంలో ఎస్పీ బందోబస్తును గూర్చి మాట్లాడుతూ బందోబస్తు విధులలో పాల్గొనే పోలీస్ అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన స్థలానికి, నిర్దేశించిన సమయానికి విధులకు హాజరై ఉండాలని, హెలిప్యాడ్, సభా ప్రాంగణం, కార్యకర్తల సమావేశం ప్రాంతం వరకు ఉన్న పాయింట్లో ఉండే అధికారులు, సిబ్బంది కాన్వాయ్ వచ్చే సమయంలో ఎంతో అప్రమత్తంగా విధులు నిర్వహిం చాలని, విధులు నిర్వహించే సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించాలని, బయట నుండి వచ్చే వాహనాలు కేటాయించిన స్థలాలలోనే పార్కింగ్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు జిల్లా ఎస్పీ ఆదేశించారు. రూటు బందోబస్తు విధులలో ఉన్న సిబ్బంది ఏదైనా సమస్య ఏర్పడినట్లయితే వెంటనే సంబంధిత ఉన్నత అధికారులకు తెలియజేయాలని, ప్రతి ఒక్కరూ పూర్తి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. రేపు జరగబోవు కార్యక్రమంకు మహిళలు ఎక్కువ సంఖ్యలో హాజరవుతున్నందున మహిళలకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండ చూడాలని బందోబస్త్ సిబ్బంది, వుమన్ పోలీసులకు సూచించారు. అనంతరం శనివారం ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను సంధర్బంగా జిల్లా ఎస్పీ భద్రతా ఏర్పాట్లను పరిశీలించి తర్లుపాడు రోడ్డు మార్గంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నుంచి సభాస్థలి వరకు నిర్వహించిన ముఖ్యమంత్రి కాన్వాయ్ ట్రయిల్ రన్‌ను ప్రత్యేకంగా పరిశీలించారు. ముఖ్యమంత్రి గారి కాన్వాయ్ వచ్చేటప్పుడు బందోబస్త్ సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని, కాన్వాయ్ వెళ్లే మార్గంలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని, కాన్వాయ్ ప్రారంభం నుంచి ముఖ్యమంత్రి కార్యక్రమం పూర్తయ్యేంత వరకూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా క్రమపద్ధతిలో బందోబస్త్ నిర్వహిస్తూ సీఎం పర్యటనను విజయవంతంగా పూర్తి చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) నాగేశ్వర రావు, మార్కాపురం డిఎస్పీ నాగరాజు, ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, కనిగిరి డిఎస్పీ పి.సాయి ఈశ్వర్ యశ్వంత్, ఎస్ బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, మార్కాపురం సీఐ సుబ్బారావు, సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు. (తరువాయి 4లో...)

# ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో పటిష్ట భద్రత

అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) నిర్వహించి అన్ని భద్రతా ఏర్పాట్లు

పరిశీలించిన కలెక్టర్ తమీమ్ అన్సారియా,

జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, ఎస్ఎస్జీ ఆఫీసర్స్



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మార్చి 7)

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంతర్జాతీయ మహిళల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 8వ తేదీ శనివారం మార్కాపురం విచ్చేయుచున్న సందర్భంగా ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ , ఎస్ఎస్జీ ఆఫీసర్స్ కలిసి అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) నిర్వహించి అన్ని భద్రతా ఏర్పాట్లు పరిశీలించారు. దీనిలో భాగంగా అధికారులు ముఖ్యమంత్రి హెలికాప్టరు దిగేందుకు హెలిప్యాడ్ ప్రాంతాన్ని, అక్కడ జరుగుతున్న భద్రత ఏర్పాట్లు పరిశీలించి మిగిలిన ఏర్పాటులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. సీఎం కాన్వాయ్‌కి సంబంధించిన రూట్‌ను పరిశీలించారు. హెలిప్యాడ్ ప్రదేశం, సభా వేదిక, కార్యకర్తల సమావేశం ప్రదేశాన్ని, చుట్టూ ఉన్న ప్రాంతాన్ని, మహిళలు లోపలకి వచ్చే, పోయే మార్గములు, వీవీఊపీ, వీఐపీ వాహనాల పార్కింగ్ స్థలములు వద్ద బందోబస్తు , భద్రత ఏర్పాటులను సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలు హాజరవుతు న్నందువలన గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, అధికారులు, ముఖ్య నాయకుల వాహనాలకు, ఇతరుల వాహనాలకు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని పోలీసు (తరువాయి 4లో...)

# ఎంపీ మాగుంటను కలిసిన ఎమ్మెల్యే విజయ్‌కుమార్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 7)

ఇటీవల గుండె సంబంధిత సర్జరీ చేయించుకున్న ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డిని శుక్రవారం చెన్నైలో వారి నివాసంలో సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ పరామర్శించారు. మాగుంట ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యేతో పాటు మద్దిపాడు మండల మాజీ తెలుగు యువత అధ్యక్షులు పోతినేని శ్రీనివాసరావు (పి.యస్.ఆర్), పలువురు నాయకులు ఉన్నారు.



# విద్యుత్ వ్యవస్థను విచ్ఛిన్నం చేసిన వైసీపీ ప్రభుత్వం

కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచబోదు


2014-19 వరకు మా ప్రభుత్వం ఒక్క రూపాయి విద్యుత్ చార్జీలు పెంచలేదు

2022-23,2023-24 సంవత్సరాలకు గాను

వైసీపీ ప్రభుత్వం రూ.15 వేల కోట్లు భారం మోపింది

విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

(షణ్ముఖ వెలుగు, అద్దంకి, మార్చి 7)



వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని విద్యుత్ వ్యవస్థ సర్వనాశనం అయ్యిందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. కూటమి ప్రభుత్వం భవిష్యత్తులో కూడా విద్యుత్ చార్జీలను పెంచబోదు మరోసారి సభా ముఖంగా స్పష్టం చేశారు. శుక్రవారం అసెంబ్లీలో వైసీపీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సమాధానం ఇచ్చారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ చార్జీలను వైసీపీ నాయకులే పెంచి, వాటిపై వాళ్లే ధర్నాలు చేసి, సభలో ఏమీ తెలియనట్టు ప్రశ్నలు అడుగుతున్నారని మండిపడ్డారు. ఇదొక వింత సాంప్రదాయమని పేర్కొన్నారు. వారం రోజులు తిరగక ముందే మండలిలో అడిగిన ప్రశ్నలే.. మళ్లీ అసెంబ్లీలో అడిగి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు చూస్తున్నారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భాద్యతారాహిత్యంతో వైసీపీ సభ్యులు సభకు రాకపోయినా సరే... ప్రభుత్వం తరపు నుంచి బాధ్యతాయుతంగా సభ్యులు అడిగిన ప్రతీ ప్రశ్నకు సమాధానం ఇస్తున్నామని తెలిపారు. 2022-23, 2023-24 ఏడాదికి గాను వైసీపీ ప్రభుత్వం ప్రజలపై రూ.15 వేల కోట్లు భారం మోపిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. గతంలో 2014-19 వరకు మా ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా విద్యుత్ చార్జీలు పెంచలేదన్న విషయాన్ని గుర్తు చేశారు. నాడు తెలుగుదేశం ప్రభుత్వం దిగిపోయేనాటికి మిగులు విద్యుత్ తో రాష్ట్రాన్ని వైసీపీ ప్రభుత్వానికి అప్పగించామని చెప్పిన మంత్రి... గత ఐదేళ్లలో విద్యుత్ వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం విచ్ఛిన్నం చేసిందని స్పష్టం చేశారు. జగన్ అనాలోచిత చర్యలతో 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపారని వైసీపీ నాయకులపై మండిపడ్డారు. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులను కూడా వైసీపీ నాయకులు తరిమి కొట్టారని పేర్కొన్న మంత్రి గొట్టిపాటి... గత టీడీపీ హయాంలో 8 గిగావాట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి చేసిన విషయాన్ని సభలో ప్రస్తావించారు. అధిక ధరలకు విద్యుత్ కొనుగోళ్లు చేసిన వైసీపీ ప్రభుత్వం వేల కోట్లు దోపిడీ చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్యుత్ కొనుగోళ్లు భారీగా తగ్గాయని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. గత ప్రభుత్వం ఏపీ జెన్కో ను నిర్వీర్యం చేసిందని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జెన్‌కో నుంచి పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేస్తూ... విద్యుత్ కొనుగోళ్లు తగ్గించినట్లు మంత్రి స్పష్టం చేశారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు





# జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేయండి

### జనసేన కార్పొరేటర్లు పిలుపు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 7)**

త్వరలో జరగబోయే జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ కార్పొరేటర్లు, నాయకులు,పార్టీ వీర మహిళలు ఒంగోలులో పిలుపునిచ్చారు. శుక్రవారం ఒంగోలులోని మాజీ మంత్రి జనసేన పార్టీ సీనియర్ నాయకులు బాలినేని కార్యాలయంలో పార్టీ ప్లీనరి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలుత అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గత పుష్కర కాలం నుంచి జనసేన పార్టీ ఎన్నో అటుపోట్లు తట్టుకొని నేడు విజయతీరాలకు చేరిందని, ఆనందం వ్యక్తం చేశారు. మా అనాయకులు పవన్ కళ్యాణ్‌తో ఎంతో మంది కలసి ప్రయాణం చేశారని, అయితే కొందరు మధ్యలో ఆగిపోయారని, కొందరు వచ్చారని పేర్కొన్నారు. ఈ నెల 14వ తేదీ పీఠా పురంలో పార్టీ ఆవిర్భావ సభ జరుగుతుందని తెలిపారు. జిల్లా నుంచి పెద్దఎత్తున పార్టీ శ్రేణులు, పవన్ కళ్యాణ్ అభిమానులు తరలిరావాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు బాలినేని సార్థ్యంలో జిల్లా నలుమూలల నుంచి భారీగా ప్లీనరీకి రావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు, కార్పొరేటర్లు మలగా రమేష్, ఈదర వెంకట సురేష్ బాబు, యనమదల నాగరాజు, నీలంరాజు సరోజ, తాడి కృష్ణలత, గోపాలరెడ్డి, గోలి లక్ష్మి, రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, నరహరి సాంబయ్య, పోకల నరేంద్ర, గంధం నరేష్, భూపతి రమేష్, పోకల వేణు, శేషగిరి, పోకల హనుమంతరావు, గోలి తిరుపతిరావు, నాగేశ్వరరావు, రాఘవ, అజీజ్, ప్రభాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.





# ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో పటిష్ట భద్రత

అధికారులను ఎస్పీ ఆదేశించారు. వారి వెంట జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాల క్రిష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) నాగేశ్వర రావు, ఎస్ఎస్‌జీ అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, ఎస్ఎస్‌జీ డీఎస్పీ పోతురాజు, మార్కాపురం డిఎస్పీ నాగరాజు, ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, కనిగిరి డిఎస్పీ పి.సాయి ఈశ్వర్ యశ్వంత్, ఎస్‌బీ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, మార్కాపురం సీఐ సుబ్బారావు, సీఐలు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.










# జనరిక్ మెడికల్ షాపులపై అపోహలు వీడాలి

### ప్రజలకు సూచించిన జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 7)**

స్థానిక టీచర్స్ కాలనీలో శుక్రవారం ప్రధానమంత్రి భారతీయ జన ఔషధ పరియోజన మందుల షాపును జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన జనరిక్ మెడికల్ షాపుల్లో మందులు కొనుగోలు చేసి 50 శాతం ఖర్చులు తగ్గించుకోవచ్చునని ఆయన అన్నారు. జనరిక్ మెడికల్ షాపులపై అపోహలు వీడాలన్నారు. భారతదేశంలో ఫార్మా సూటికల్ కంపెనీలు, పరిశోధన కేంద్రాలు ప్రైవేట్ రంగాలన్నారు. అందువల్ల మందులు తయారీ , పరిశోధన హక్కులు ఫార్మ సూటికల్ కంపెనీలు కలిగి ఉన్నాయన్నారు. ఫార్మాసూటికల్ ప్రైవేట్ కంపెనీలు పేటెంట్ హక్కులు ఉన్నంత కాలం వారు అధిక ధరలకు మందులను విక్రయిస్తున్నారన్నారు. జనరిక్ మందుల షాపుల్లో కూడా ప్రైవేట్ మందుల షాపుల్లో విక్రయించే మందులలాగా ఉంటాయని వాటిల్లో ఎలాంటి తేడాలు ఉండవని ప్రజలందరి విషయాన్ని గమనించాలని ఆయన తెలిపారు. జనరిక్ మందుల షాపుల్లో దీర్ఘకాలిక వ్యాధులతో షుగర్, బీపీ, కిడ్నీ సమస్యలు, క్యాన్సర్ వంటి రోగాలకు ఎక్కువ శాతం మందులు వినియోగించవలసి ఉంటుందని, వాటి ధరలు కూడా ఎక్కువగా ఉంటాయని ప్రజలు జనరిక్ మెడికల్ షాపుల్లో తక్కువ ధరకు కొనుగోలు చేసుకుని ఖర్చులను తగ్గించుకోవచ్చునని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

### ఎంపీ మాగుంట

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 7)**

1908లో న్యూయార్కులో తక్కువ పని గంటలు, మెరుగైన జీతం, ఓటు హక్కు డిమాండ్లతో 15 వేల మంది మహిళలు మొదటగా కార్మిక ఉద్యమం నిర్వహించారు. మహిళా దినోత్సవాన్ని అంతర్జాతీయంగా నిర్వహించాలనే ప్రతిపాదన మొదట చేసింది క్లారా జెట్కిన్ అనే మహిళ. 1910లో జరిగిన అంతర్జాతీయ మహిళల సదస్సు దీన్ని ఆమోదించింది. 1917 మార్చి 8న పీటర్స్ బర్గ్‌లో జరిపిన మొదటి మహిళ దినోత్సవం నాటినుండి మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రపంచమంతటా జరుపుకుంటున్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజక, సాంస్కృతిక తదితర అన్ని రంగాలలో స్త్రీల సమాన భాగస్వామ్యంతో సంపూర్ణ మహిళా సాధికారిత సాధనకు పురుషులుకూడా పాటుపడాలని కోరుచూ, ఈ మహిళా దినోత్సవాన్ని ఆనందంగా జరుపుకోవాలని ప్రకాశం జిల్లా ప్రజలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా హదియా ఫీర్ దోస్త్ పుట్టినరోజు వేడుకలు

### ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ డిఆర్‌యుసిసి మెంబర్ ఎంఎన్ రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, శ్రీశైలం, మార్చి 7)**

హరిఫా( అనిత పొట్టి) షేక్షావలి, రెహమాన్ కుమార్తె హదియా ఫిర్ దోస్త్ పుట్టినరోజు వేడుకలు శ్రీశైలం పట్టణంలోని వారి స్వగృహం నందు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ డిఆర్‌యుసిసి మెంబర్, సినీ నటుడు ఎమ్ఎన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై హదియా ఫిర్ దోస్త్‌కి కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. హదియా ఫిర్ దోస్తీ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో షేక్ అన్వర్ హుస్సేన్, బాలకృష్ణ, మస్తాన్వలి, చాంద్ బాషా, తజ్కియా అంజుమ్ సనా, బంధువులు, సన్నిహితులు, స్నేహితులు పాల్గొన్నారు.



# శ్రీ వీరేశ్వర స్వామి (వీరన్న స్వామి) దేవస్థానం


### చైర్మన్‌గా గుడిపాటి చిన్న వెంకటయ్య

**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, మార్చి 7)**

తురిమెళ్ళ శ్రీ వీరేశ్వర స్వామి(వీరన్న స్వామి) దేవస్థానం చైర్మన్‌గా గుడిపాటి చిన్న వెంకటయ్యని నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ ఎండోమెంట్ డిపార్ట్మెంట్ డిప్యూటీ కమిషనర్ ఇచ్చిన ఉత్తర్వుల ప్రతిని తురిమెళ్ళ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి సన్నిధిలో మాజీ సర్పంచ్ నారి శెట్టి వీరమ్మకి బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, బిట్స్ సీఈవో బెల్లంకొండ విజయలక్ష్మి అందజేశారు. ఈ సందర్భంగా సంపూర్ణ సహకారాన్ని అందించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుమల అశోక్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాద సుభద్ర, బిట్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, టిడిపి నాయకుడు మాద నాగేశ్వరరావు, నారిశెట్టి కరుణాకర్, బెల్లంకొండ సాయిబాబు (రిటైర్డ్ టీచర్), బెల్లంకొండ వెంకటయ్య, అర్చకులు ఏ. వెంకట రంగాచార్యులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరామ్ వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న బైరెడ్డి, దారపనేని



(షణ్ముఖ వెలుగు, పామూరు, మార్చి 7)

కనిగిరి నియోజకవర్గం సిఎస్ పురం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రముఖ రియల్టర్ శ్రీరామ్ శ్రీనివాసులు ధర్మపత్ని రత్నకుమారి దంపతుల కనిష్ట పుత్రిక సుస్మిత, నెల్లూరు జిల్లా కందుకూరు గ్రామ వాస్తవ్యులు శెట్టి వెంకట కృష్ణారావు ,సునీతల ఏకైక పుత్రుడు వెంకట సాయి సుధీర్‌ల వివాహ వేడుకలు గురువారం రాత్రి పువ్వాడి రాధాకృష్ణ కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు బైరెడ్డి జయరామిరెడ్డి పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకల్లో శ్రీరామ్ వెంకట్రావు, ప్రమీల దంపతులు, కనిగిరి బిజెపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొండిశెట్టి వెంకటరమణయ్య, పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకటసుబ్బయ్య,అల్లు శ్రీనివాసులు దంపతులు, ఆకుల మోహన్, ఆకుపాటి వెంకటేష్, షేక్ షంషూర్, బండ్ల నారాయణ, పోక నాయుడు బాబు, మట్లే రాహుల్ యాదవ్, యరశింగు రాయుడు, శ్రీరామ్ వారి బంధుమిత్రులు, శెట్టి వారి బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

## ఉలవపాడు మండల వైసీపీ కమిటీ సభ్యుల నియామకం

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 7)

మండల కేంద్రమైన ఉలవపాడులోని శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ ఆపోజిట్‌లో ఉన్న నూతన కాంప్లెక్స్ నందు నేడు అనగా శనివారం మధ్యాహ్నం 2 గంటలకు ఉలవపాడు మండల వైసీపీ కమిటీ సభ్యులను నియమించారు. మండలంలోని జడ్పిటిసి, ఎంపీపీ, వైస్-ఎంపీపీలు, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థలోని వివిధ హోదాలో ఉన్న నాయకులు, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు వైసీపీ కుటుంబ సభ్యులందరూ ఈ సమావేశంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నన్నం పోతురాజు ఒక ప్రకటనలో తెలిపారు.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



(షణ్ముఖ వెలుగు, రాచర్ల, మార్చి 7)

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అనుములవీడులో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష వ్రాయడానికి అవసరమైన పరీక్ష ప్యాడ్, పెన్నులు, స్కేల్ మొదలైన పరీక్ష సామాగ్రి ని యడవల్లి గ్రామానికి చెందిన యశ్వంత్ ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య తన సొంత నిధుల నుంచి ఖర్చు చేసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.బాలరాజుకు శుక్రవారం అందజేయగా వాటిని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మొర్రి.పిచ్చయ్య హిందీ ఉపాధ్యాయులుగా మొదటి నియామకం ఇదే పాఠశాలలో చేరారని అప్పటి నుంచి ప్రతి ఏడాది ఈ పాఠశాలకు సహకరిస్తున్నారని తెలిపారు. మొర్రి పిచ్చయ్య మాట్లాడుతూ పరీక్షలు రాసేటప్పుడు తీసుకోవాల్సిన మెలకువలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులందరూ 10వ తరగతి పరీక్షలు బాగా రాసి అత్యధిక మార్కులు తీసుకొచ్చి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొని పిచ్చయ్యను అభినందించారు.

# దామచర్ల సక్కుబాయమ్మ డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవం




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 7)

స్థానిక దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డి.కళ్యాణి అంతర్జాతీయ మహిళా ఉద్యమం గురించి వివరించి నేటి సమాజంలో పిల్లలు ఎలా ఉండాలో వివరించారు సంఘమిత్ర హాస్పిటల్ డాక్టర్ దీప ఆరోగ్యం ఏ విధంగా ఉంచుకుంటే ఈ తరంలో మహిళ ముందుకు వెళ్లగలదో వివరించారు. సంఘమిత్ర హాస్పిటల్ డాక్టర్ నందిత సిపిఆర్ (హృదయశ్వాసకోశ పునరుజ్జీవనం) గురించి పిల్లలకు వివరించారు. సిపిఆర్ ఉపయోగించే ప్రదర్శనను పిల్లలకు చూపించడం జరిగింది. దాని యొక్క ఉపయోగాలను పిల్లలకు వివరించారు.ఐక్యూఏసీ (అంతర్గత నాణ్యత హామీ సెల్.) కోఆర్డినేటర్ పి.కుసుమకుమారి మహిళకు చదువు ఏ విధంగా ఉపయోగపడుతుందో పిల్లలకు వివరించారు. మహిళా సాధికార విభాగ కోఆర్డినేటర్ ఇందిరా పిల్లలను ఉద్దేశించి ఇంటికి మహిళా యొక్క ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక సిబ్బంది, విద్యార్థిని పాల్గొని వృక్షశాస్త్ర విభాగాధిపతి డోలా అనంతలక్ష్మిని మహిళా దినోత్సవం సందర్భంగా సన్మానించారు.





## పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 7)

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 22 మందికి మంజూరైన రూ.30 లక్షల రూపాయల చెక్కులను బాధితులకు అందజేశారు టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని చికిత్సలు పొందిన వారితో పాటు ఇతర రాష్ట్రాల్లోని ఆస్పత్రుల్లో వైద్యం పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. పేదల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఉదారంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సాయం మంజూరు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.







## మహిళలకు 50% రిజర్వేషన్ కల్పించి, అమలు చేసిన జగన్

### వెంకటగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త నేదురుమల్లి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 7)

వాకాడులోని నేదురుమల్లి నివాసంలో విలేకరుల సమావేశంలో వెంకటగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... 8వ తేదీ అనగా రేపు అంతర్జాతీయ మహిళ దినోత్సవ సందర్భంగా ముందస్తు మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వైసిపి పాలనలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళలకు 50% రిజర్వేషన్ కల్పించి అమలు చేసిన వ్యక్తి మన జగన్మోహన్ రెడ్డి అని అది ఏ ప్రభుత్వానికి సాధ్యం కాదని చెప్పారు. ఇప్పుడు కూడా అదే నిబంధనలతో ముందుకు వెళుతున్నాము అని ప్రజల కోసం పాటుపడే వైఎస్ఆర్సిపి పార్టీ ప్రభుత్వం తిరిగి 2027 జెమిలి ఎన్నికలలో విజయం సాధించి మరొకసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుంటామని చెప్పారు. ఈసారి ప్రజలే కాదు ప్రతి కార్యకర్తను కూడా చూసుకుంటానని భరోసా వారి నోటి ద్వారా వచ్చిందని, దానిని తప్పకుండా ఆచరిస్తారని అందరికి తెలుసు ఎందుకంటే మాట ఇచ్చారంటే మాట తప్పని వారు మన జగన్ మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. ఈ విషయాన్ని నాయకులు, కార్యకర్తలు దృష్టిలో ఉంచుకొని ఉత్తేజంగా ఉత్సాహంగా పార్టీ కార్యక్రమంలో పనిచేస్తున్నారని చెప్పారు.

# వెలిగొండ ప్రాజెక్ట్‌పై సీఎం స్పష్టమైన ప్రకటన చేయాలి

### మార్కాపురం జిల్లా, మెడికల్ కాలేజీపై జిల్లా అభివృద్ధి పై స్పష్టత ఇవ్వాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి యం యల్ నారాయణ డిమాండ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 7)

ముఖ్యమంత్రి జిల్లాలోని మార్కాపురం పర్యటన సందర్భంగా జిల్లా పశ్చిమ ప్రాంత ప్రజల జీవనాడి పూలసుబ్బయ్య వెలిగొండ ప్రజక్ట్‌కు బడ్జెట్‌లో అవసరమైన నిధులు కేటాంచని నేపథ్యంలో వెలిగొండ ప్రాజెక్ట్‌పై స్పష్టమైన ప్రకటన చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యం.యల్.నారాయణ డిమాండ్ చేశారు. తక్కువ ఖర్చుతో ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలోని కరువు పిడిత ప్రాంతాల అభివృద్ధికి ప్రజలు అన్నివిధాల ప్రయాజనం చేర్చే వెలిగొండ ప్రజక్ట్ ను పూర్తిచేయడం ప్రభుత్వ బాధ్యత అని నారాయణ తెలిపారు. కానీ ముఖ్యమంత్రి పర్యటన వివరాలలో వెలిగొండ సందర్శన లేదు. కానీ జిల్లా మంత్రి డోలా బాలవీరాజనేయులు తన ప్రకటనలో వెలిగొండ టన్నెల్ ను ముఖ్యమంత్రి గారు సందర్శిస్తారు అని ప్రకటించారు. ఇది జిల్లా ప్రజలను తప్పుదోవ పట్టించడమే. తక్షం ముఖ్యమంత్రి షెడ్యూల్ లో మార్పు చేసి వెలిగొండ సందర్శన తప్పకుండ ఉండాలని ప్రకాశం జిల్లా ప్రజలు రైతుల పక్షాన సిపిఐ ప్రకాశం జిల్లా సమితి డిమాండ్ చేస్తున్నాది.అలాగే ఎన్నికలకు ముందు ఈ ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీలు మార్కాపురం జిల్లా ఏర్పాటు పైన, మార్కాపురం మెడికల్ కాలేజీపైన, జిల్లా అభివృద్ధి పైన స్పష్టత ఇవ్వాలని నారాయణ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. జిల్లా లోని దొనకొండ నిమ్జ్,నడికుడి, శ్రీకాళహస్తి రైల్వే లైన్, ఒంగోలు ఎయిర్పోర్ట్, ఆంధ్రకేసరి యూనివర్సిటీ అభివృద్ధిపై కూడా స్పష్టత ఇవ్వాలని,జిల్లాలోని ఒంగోలు కార్పొరేషన్, మార్కాపురం మున్సిపాలిటీ, కనిగిరి, గిద్దలూరు, పొదిలి, దర్శి,చీమకుర్తి నగర పంచాయతీ లకు మంచినీటి పథకాలు మంజూరైనప్పటికీ అతి తక్కువ నిధులు కేటాయించడటం దారుణమని అన్నారు. ఆక్వా కల్చర్ హాబ్, సి. యస్.పురం మండలంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, పామూరు మండలం దూబగుంటలో ట్రిబుల్ ఐటీ కళాశాల ఎప్పుడు నిర్మిస్తారనేది స్పష్టం చేయాలని అన్నారు. పాలేటిపల్లి రిజర్వాయర్‌కు రూ.7కోట్లు అవసరం రూ.10 లక్షలు కేటాయించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రాజెక్టులపై చిన్న చూపు చూడటాన్ని అయన తప్పుబడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా పర్యటనకు వస్తున్న నేపథ్యంలో జిల్లా అభివృద్ధిపై ప్రజలకు స్పష్టతన ఇవ్వాలని డిమాండ్ చేసున్నామన్నారు. అందుకు జిల్లా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఓట్లేసినందుకు శిక్ష ఎస్సీ, ఎస్టీలకా? శిక్షణ బిసి, ఈడబ్ల్యూఎస్, కాపులకా?

## కుట్టు మిషన్ల పంపిణీలో కూడా కుల వివక్షేనా ముఖ్యమంత్రి గారు..!

## ఎస్సీ, ఎస్టీ మహిళల్ని మరిచి మహిళా దినోత్సవమా?




### దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 7)**

మహిళా దినోత్సవం రోజు లక్ష మంది మహిళలకు టైలరింగ్ పనిలో శిక్షణను ప్రారంభిస్తున్న కూటమి ప్రభుత్వం, ఎస్సీ ఎస్టీ మహిళలకు శిక్షణలో అవకాశం కల్పించకపోవడం కుల వివక్షేనని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నాగేంద్ర మాట్లాడుతూ, స్వయం ఉపాధి కోసం రాష్ట్రంలో లక్షమంది బిసి, ఈడబ్ల్యూఎస్, కాపు మహిళలకు 255 కోట్ల రూపాయలతో ప్రభుత్వం శిక్షణ ఇస్తుందన్నారు. శిక్షణ అనంతరం బిసి, ఈడబ్ల్యూఎస్, కాపు మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లను కూడా ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో జగన్ ప్రభుత్వం సంక్షేమానికి పాతర వేసిందని, తాము అధికారంలోకి వస్తే ఇంటింటికి సంక్షేమ పథకాలు అందిస్తామని టిడిపి బిజెపి జనసేన పార్టీలు ఉమ్మడి మేనిఫెస్టోలో ప్రకటించాయన్నారు. అన్ని కులాల ప్రజలు ఓట్లు వేస్తే అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, అధికారం చేపట్టాక ఎస్సీ ఎస్టీలను నిర్లక్ష్యం చేయటం సరికాదన్నారు. ఓట్లేసినందుకు ఎస్సీ ఎస్టీలకు శిక్ష వేశారన్నారు. శిక్షణ మాత్రం బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు లకు ఇవ్వడం, ఎస్సీ ఎస్టీ లను మరచి మహిళా దినత్సవాన్ని జరపటం సిగ్గుచేటన్నారు. 2024 ఫైనల్ క్వార్టర్ బడ్జెట్ మురిగి పోతుందని ఎస్సీలకు బీసీలకు లోన్లు ఇచ్చేందుకు నోటిఫికేషన్ ఇచ్చి, కేవలం బీసీలకు మాత్రమే యూనిట్లు గ్రౌండ్ చేస్తూ, ఎస్సీలకు లోన్లు ఆపివేశారన్నారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని నిత్యం చెప్పే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎస్సీ ఎస్టీ మహిళల పాత్రను నిర్లక్ష్యం చేశారని నాగేంద్ర మండిపడ్డారు. బీసీ సంక్షేమానికి 23,260 కోట్లు, సాంఘిక సంక్షేమ శాఖకు 10,909 కోట్లు,ఈడబ్ల్యూఎస్ సంక్షేమానికి 10,619 కోట్లు, ఆర్యవైశ్య కార్పొరేషన్కు 515.95 కోట్లు, బ్రాహ్మణ కార్పొరేషన్ కు 323.73 కోట్లు, ఈబీసీ కార్పొరేషన్ కు-860.46 కోట్లు, కమ్మ కార్పొరేషన్-1,637.52 కోట్లు, కాపు కార్పొరేషన్-4,672.55 కోట్లు, క్షత్రియ కార్పొరేషన్-248.25 కోట్లు, రెడ్డి కార్పొరేషను 1,881.54 కోట్లు కేటాయించారన్నారు. ఈ కార్పొరేషన్లకు స్వయం ఉపాధి ఆర్థిక కార్యకలాపాలకు విడిగా బడ్జెట్ కేటాయించారన్నారు. గతంలో ఎస్సీ ఎస్టీల సంక్షేమానికి బహిరంగంగా బడ్జెట్ కేటాయించి, నిధుల్ని రహస్యంగా దారి మళ్ళించేవారన్నారు. అయితే నేడు ఎస్సీ ఎస్టీలకు బడ్జెట్లో కేటాయింపులు గణనీయంగా తగ్గించేశారని నాగేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మాటలు రాని చిలకలు కూడా ప్రశ్నలు చెబుతున్నాయని, ఎస్సీ, ఎస్టీ ప్రజా ప్రతినిధులు చిలుక పలుకులు కూడా పలకటం లేదన్నారు. సాధారణంగా ప్రజాప్రతినిధులు తమ ప్రాంతానికి సంబంధించిన, తమ జాతులకు సంబంధించిన ప్రజల సమస్యల మీద మాట్లాడుతారని, ఇదేమి తప్పు కాదని, అయితే ఆంధ్రప్రదేశ్ లో మాత్రం ఎస్సీ ఎస్టీ ప్రజా ప్రతినిధులకు తమ జాతి ప్రయోజనాల కోసం మాట్లాడిన చరిత్ర లేదన్నారు. విచిత్రం ఏమిటంటే ప్రతిపక్షంలో ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు సైతం ప్రభుత్వ వివక్షతను ప్రశ్నించటం లేదన్నారు. కూటమి ప్రభుత్వ పనితీరుని ప్రజలు గమనిస్తున్నారని, సరైన సమయంలో స్పందిస్తారని, ప్రభుత్వ పథకాల అమలులో ఎస్సీ ఎస్టీల పట్ల కొనసాగుతున్న వివక్షతకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫుల్ స్టాప్ పెట్టాలని నాగేంద్ర డిమాండ్ చేశారు.

# మహిళలు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని హక్కులను కాపాడుకోవాలి



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 7)

మండలంలోని ముండ్లమూరి వారి పాలెం, చెరుకూరు సచివాలయం పరిధిలో శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ సూపర్వైజర్ రమాదేవి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీమన్నారాయణ మాట్లాడుతూ సమాజంలో మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని హక్కులను కాపాడుకోవాలని, మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని కొంతమంది మహిళలు తమ హక్కులను కాలరాసుకుంటున్నారని మహిళలు భయపడకుండా ముందంజలో ఉండాలని, అలాగే సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న, అమాయకత్వం పేదరికం అవగాహన లోపంతో గ్రామీణులు అబార్షన్ చేయించు కుంటున్నారు. అన్నీ తెలిసిన కొందరు వైద్యులే ధనార్జన ధ్యేయంగా అబార్షన్లు చేస్తున్నడడంతో ఆడపిల్లలు ప్రపంచాన్ని చూడకుండానే కన్నుమూస్తున్నారు. ఈ భృణహత్యలను ఆరోగ్య సిబ్బంది పరోక్షంగా సహకరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. ప్రతి ఒక్కరూ తెలుసుకొని ఆడపిల్లలను ఈ లోకాన్ని చూడనిద్దామని ఆయన అన్నారు. అనంతరం మారథాన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు, ఉపాధ్యాయ ఉపాధ్యాయులకు, 2కే రన్, మ్యూజికల్ చైర్స్, వివిధ స్పోర్ట్స్ ఆక్టివిటీ నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పిడి శ్రీదేవి, రజిని,బాలసుధ, నిరీష, మస్తానమ్మ, సురేష్, జ్యోతి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



# గుంతలు పూడ్చి మా ప్రాణాలు కాపాడండి సార్...?

## మర్రిపూడి -గుండ్లసముద్రం రహదారి గుంతలమయం

## ఆర్ అండ్ బి శాఖ అధికారులను వేడుకుంటున్న ప్రయాణికులు



**(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, మార్చి 7)**

మండల కేంద్రమైన మర్రిపూడి నుండి గుండ్లసముద్రం మధ్యలో ఆర్ అండ్ బి రహదారిలో లోతైన గుంతల కారణంగా ద్విచక్ర వాహనచోదకులు ప్రతినిత్యం ప్రమాదాలకు గురై తీవ్ర గాయాలవుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. రెండు రోజుల క్రితం కందుకూరు చెందిన ప్రైవేట్ బ్యాంకు ఉద్యోగి బైకుపై స్పీడ్గా వస్తూ రహదారి మధ్యలో ఉన్న గుంతలో వాహనం దిగడంతో కంట్రోల్ చేయలేక ప్రమాదానికి గురై తలకి బలమైన గాయం కావడంతో మర్రిపూడి పోలీసులు, క్షతగాత్రుడిని 108 ద్వారా మెరుగైన వైద్య కోసం పొదిలికి తరలించారు. అదే రోజు సాయంత్రం ఆటో బోల్తా పడి ఐదుగురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాల గురైన బాధితులు కొండపి ఆర్ అండ్ బి శాఖ అధికారులు కనీసం మట్టితోనైనా ఈ గుంతలను పూడ్చి మా ప్రాణాలను కాపాడాలంటూ బాధితులు వాపోతున్నారు.

# మహిళలకు సహాకారం అందిస్తున్న కేంద్రం







**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 7)**

సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ ఆఫీస్ నెల్లూరు వారి ఆధ్వర్యంలో నారాయణ నర్సింగ్ కళాశాల వారి సహకారంతో మహిళా దినోత్సవ సందర్భంగా శుక్రవారం నారాయణ నర్సింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో క్షేత్ర ప్రచార సహాయకులు పి.హరికృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో సహాయ, సహకారాలు అందిస్తుందన్నారు. శాస్త్ర ,సాంకేతిక ,విద్య ,వైద్య ,ఉపాధి రంగాల్లో ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం మహిళలకు తోడు ఉందన్నారు. వివిధ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందచేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ బి.వనజ కుమారి, సిడబ్ల్యుసి చైర్మన్ మాధవి, ప్రభుత్వ న్యాయవాది రమాదేవి, ఏపీయూ డబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి జయప్రకాష్. లోక్ అదాలత్ సభ్యులు మాలకొండారెడ్డి ,విద్యార్థులు, ఉపాధ్యాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదు

## సంబంధిత రైస్ మిల్లర్ల పై క్రిమినల్ కేసులు పెట్టాల్సి వస్తోంది

### జిల్లా కలెక్టర్ ఒ ఆనంద్



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 7)**

ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదని, సంబంధిత రైస్ మిల్లర్ల పై క్రిమినల్ కేసులు పెట్టాల్సి వస్తుందని జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ హెచ్చరించారు. శుక్రవారం కలెక్టర్ వారి ఛాంబర్లో రైస్ మిల్ అసోసియేషన్ ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కు సంబంధించి ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరను రైతుకు చెల్లించాల్సిందేనన్నారు. అంతకంటే తక్కువకు కొనుగోలు చేస్తే ఆయా దళారులు, వ్యాపారుల పై తీవ్ర చర్యలు ఉంటాయన్నారు. మిల్లర్లు పై కేసులు పెట్టే వరకు పరిస్థితి ని తీసుకురావద్దన్నారు. రైతులు, వ్యాపారులు ఉభయులు నష్టపోకూడదనే ఉద్దేశంతోనే



ప్రభుత్వం ఉన్నదన్నారు. జిల్లాలోని 105 రైస్ మిల్లుల వద్ద సచివాలయ సిబ్బందిని అందుబాటులో ఉంచుతామన్నారు. రాబోయే నాలుగు రోజుల్లో బ్యాంక్ గ్యారెంటీలు చూపించాలని రైస్ మిల్లర్లను ఆదేశించారు. గోనె సంచులను అందుబాటులో ఉంచాలన్నారు. బ్యాంక్ గ్యారెంటీలు చూపి వెంటనే కొనుగోళ్లు ప్రారంభించిన వారికి ప్రభుత్వం తరఫున సహకారం ఉంటుందన్నారు. అంతిమంగా ఆరుగాలం శ్రమించి కష్టించే రైతులు నష్టపోకుండా చూడాల్సిన భాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ సమావేశం లో జాయింట్ కలెక్టర్ కార్తీక్, డి ఎస్ ఒ అంకయ్య, పౌర సరఫరాల సంస్థ డియం అర్జున్ రావు, వివిధ రైస్ మిల్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మహిళా హక్కులపై అవగాహన

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మార్చి 7)**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కనిగిరి మండలం పరిధిలోని ఎరువారిపల్లి గ్రామంలో ప్రభుత్వ శాఖలు,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా, బాలిక హక్కులు, బాల్యవివాహల నిషేధం పై అవగాహన కలిగించారు.మహిళా సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు మిషన్ ఇంద్ర ధనుష్, కిషోర్ శక్తి యోజన, ప్రధానమంత్రి మాతృ వందన యోజన, ప్రధానమంత్రి ముద్ర యోజన వంటి వాటిపై అవగాహన కలిగించారు. మహిళా హెల్ప్ నెంబర్ 181,పోలీస్ 100,ఒన్ ఇండియా ఒన్ ఒన్ నేషన్ 112 గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దమ్ము వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శి వి. రవి కుమార్,మహిళా పోలీస్ సుస్మిత రెడ్డి, వెలుగు వి ఎ ఓ వరలక్ష్మి, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు,అంగన్వాడీ టీచర్స్ శ్రీదేవి, కుమారి,సార్డ్స్ సంస్థ కమ్యూనిటీ సోషల్ వర్కర్ సలోమి,మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు ద్రోహం చేసిన కూటమి ప్రభుత్వం

## వైసీపీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి మల్లి నిర్మల
## వైసీపీ పాలనలో మహిళల సంక్షేమానికి అనేక పథకాలు అందించారు
## మీడియా సమావేశంలో వైసీపీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి మల్లినిర్మల



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 7)

టీడీపీ కూటమి ప్రభుత్వం మహిళలను ద్రోహం చేసిందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి మల్లినిర్మల అన్నారు. శుక్రవారం నెల్లూరు నగరంలోని డైకస్‌రోడ్డులో ఉన్న పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళా దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి సంతోషకరమైన వార్తలను చెప్పి శుభాకాంక్షలు చెప్పదలుచుకున్నదో తెలియజేయాలన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో మహిళలకు పెద్దపీట వేయడం జరిగిందని చెప్పారు. మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు అందించారన్నారు. చివరికి ఎన్నికలకు ముందు ఆపధర్మ ముఖ్యమంత్రిగా ఉండి ఆసమయంలో ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ చేయూత పథకం కింద లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో నగదు జమ చేశారని గుర్తు చేశారు. అంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళల సంక్షేమం గురించి నిరంతరం ఆలోచించి వారికోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. ప్రస్తుతం ఉన్న టీడీపీ కూటమి ప్రభుత్వం మోసపూరిత మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని దుయ్యబట్టారు. మహిళా దినోత్సవం రోజున మహిళలకు కొత్త పథకాలేమైనా ఇవ్వబోతున్నారా.. లేదా సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేయనున్నారా.. మహిళలకు ఎలాంటి కానుకలు అందిచబోతున్నారనే విషయాన్ని తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమ్మఒడి వంటి కొత్తరకం పథకాలను ప్రవేశపెట్టారని ఇటువంటి పథకాలే తాను ప్రజలకు అందించాలన్న ఉద్దేశంతోనే చంద్రబాబునాయుడు కాపీ కొట్టి తల్లికి వందనం పేరుతో మహిళలను మోసం చేశారన్నారు. అదేవిధంగా వైఎస్సార్‌సీపీ చేయూత పథకాన్ని ప్రవేశపెడితే ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆడబిడ్డ నిధి అని పేరుపెట్టి ఇంత వరకు ఆ మాటే లేదని ఇప్పటికైనా మహిళా దినోత్సవం రోజున మహిళల ఖాతాలోకి ఆడబిడ్డ నిధి కింద డబ్బులు జమ చేస్తారా అని ప్రశ్నించారు. ఉచిత బస్సు అని చెప్పారే కానీ నేటికి ఆఊసే లేదన్నారు. పక్క రాష్ట్రాల్లో ప్రజా సంక్షేమ పథకాలు ఎవిధంగా అమలు చేస్తున్నారో పరిశీలించాలని మంత్రుల్ని పంపిస్తున్నామని, అమ్మ ఒడి పథకానికి రూట్‌మ్యాప్ వేస్తున్నామని మంత్రి లోకేష్ చెప్పడం చూస్తుంటే కేవలం కల్లిబొల్లి మాటలనే అర్థమవుతుందన్నారు. ఇదంతా చూస్తుంటే కూటమి ప్రభుత్వం మహిళలను నిండా ముంచేసిందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీల పార్టీ అంటే తెలుగుదేశం పార్టీ అని అంటూ బీసీలకు 50సంవత్సరాలకే పెన్షన్ అని చెప్పి ఇంత వరకు ప్రవేశ పెట్టకుండా మోసం చేసిందని దుయ్యబట్టారు. వాల్మీకి బోయలు, రజకులు, వడ్డెర్లు వంటి అనేక బీసీ కులాలను ఎస్సీ, ఎస్టీ జాబితాల్లో చేర్పిస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చారని ఈవిషయంపై అసెంబ్లీ సమావేశాల్లో ఏమైనా తీర్మానం చేశారని అని ప్రశ్నించారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ కూటమి ప్రభుత్వమే ఉందికదా మరి రిజర్వేషన్లకు సంబంధించి తీర్మానం గురించి ఊసే ఎందుకు ఎత్తడం లేదని సమాధానం చెప్పాలన్నారు. బాగా పనిచేస్తే ప్రజలు మరోసారి అవకాశం ఇస్తారు కదా, మరి అలాంటప్పుడు 2014లో అధికారంలో ఉన్న టీడీపీ 2019కి వచ్చేసరికి ఎందుకు ప్రజలు ఓడించారు అని ప్రశ్నించారు. ఇందుకారణం బాగా పనిచేయలేదనే కదా అర్థం అని మంత్రి నారాయణ గుర్తుంచుకోవాలని సూచించారు. ప్రజల్ని మోసం చేసి టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తాము మాట్లాడుతు న్నామన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చినప్పుడు టీడీపీకి 23సీట్లు ఉన్నాయని అసెంబ్లీలో ప్రతిపక్షం ఉండాలన్న ఉద్దేశంతోనే తమ నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిజాయితిగా వ్యవహరించారని గుర్తు చేశారు. అదేగనుక వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆ రోజు కనుసైగ చేసి ఉంటే 15 మంది ఎమ్మెల్యేలు వైఎస్సార్‌సీపీ వైపుకు వచ్చేవారన్నారు. ప్రస్తుతం తమ పార్టీకి 11సీట్లు ఉంటే ప్రతిక్ష హోదా ఇవ్వకూడదని ఎక్కడైనా రూల్ ఉందా అని మంత్రి నారాయణను ప్రశ్నించారు. గతంలో దొడ్డిదారిన ఎమ్మెల్సీ తెచ్చుకుని మంత్రి అయిన నారాయణ నేను చాలాబాగా పనిచేశానని చెప్పుకున్నావే, మరి 2019లో ఎందుకు నిన్ను ప్రజలు ఓడించారు.. దీనికి సమాధానం చెప్పగలవా అని ప్రశ్నించారు. తమ నాయకుడు వైఎస్ జగన్ ప్రతిపక్ష హోదా ఇవ్వమని అడిగితే ఇక్కడ కుదరదు జర్మనీలో ఇస్తారని డిప్యూటి సీఎం హేళనగా మాట్లాడటం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. డిప్యూటి సీఎం పవన్‌కు నకిలీ అధికారిని ఏర్పాటు చేయడం, భద్రత తగ్గించడం వంటి విషయాలపైన జనసేన నాయకులు దిష్టిబొమ్మను దహనం చేయాల్సి ఉంటే మరి ఎందుకు చేయలేదన్నారు. నిన్నటి రోజున ఎవరిదో దిష్టిబొమ్మను దహనం చేస్తూ జై జగన్ అంటూ నినాదాలు చేసిన జనసేన నాయకులకు తాను కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ప్రెస్‌మీట్‌లు పెట్టి మానాయకుడు వైఎస్ జగన్‌ను నీవు మగాడికి ఎక్కువ అని మాట్లాడిస్తున్నారే.. నిజంగానే వైఎస్ జగన్ మగాడు కాబట్టే ఆరోజు కేంద్రాన్ని ఎదురించి ఒంటరిగా పోరాటం చేసి సీఎం కాగలిగాడని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9నెలలు గడుస్తున్నా కూడా నేడు ప్రజలు పడుతున్న అవస్థలు, ఏపీలో అధికార పార్టీ నేతలు పాల్పడుతున్న దాష్టికంపైన రాష్ట్రపతి పాలన కావాలని అని ఢిల్లీగడ్డపైన నినదించిన నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిజంగానే మగాడే అని చెప్పారు. మా పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి అని ఒకసారి ఉప ముఖ్యమంత్రి అని మరొక సారి జనసేన నాయకులు చెబుతుంటారని దీనిపై మీ నాయకులకు ఒక క్లారిటీ ఇవ్వాలని, అదేవిధంగా భద్రత ఎందుకు తగ్గిస్తున్నారనే విషయంపైన అలాగే కోస్తాంధ్రాకే ఎందుకు పరిమితం అయ్యారనేదానిపైన కూడా ప్రజలకు పవన్ స్పష్టత ఇవ్వాలన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారా.. హామీల అమలు విషయంలో ఎందుకు ముందుకు రావడం లేదని ఆమె ప్రశ్నించారు. మహిళలకు ఇస్తామన్న సంక్షేమ పథకాలు ఇవ్వకుండా ఎందుకు పంగనామాలు పెట్టారో తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. బడాయి బాబు మాటలు నమ్మి మోసపోయామని మహిళలు నేడు మానసికక్షోభ పడుతున్నారని చెప్పారు. మహిళలకు, బడుగు, బలహీన వార్గలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఇందుకోసం వైఎస్సార్‌సీపీ తరపున ప్రజల పక్షాన నిలబడి న్యాయపోరాటం చేస్తామని ఆమె చెప్పారు.

# జీజీహెచ్‌లో అన్ని విభాగాల్లో మహిళలే నడిపిస్తున్నారు

## రెడ్‌క్రాస్ మెంబెర్ కె శ్రీనివాసరెడ్డి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 7)

జీజీహెచ్‌లో సూపరిటెండెంట్ నుంచి అనేక విభాగాల్లో మహిళలే ఉండి నడిపిస్తున్నారని రెడ్ క్రాస్ మెంబెర్ కె.శ్రీనివాస రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిజిహెచ్ సూపరింటిండెంట్ డాక్టర్ టి.జమునతో పాటు మహిళా సిబ్బందిని కలసి సత్కరించారు. ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు జీజీహెచ్ సూపరిండెంట్. "వైద్యో నారాయణాహరి" అని, వైద్యులు దేవుడితో సమానమని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎగ్జికూటివ్ మెంబరు ,మానవత స్వచ్ఛంద సేవాసంస్థ కన్వీనర్ కపురం శ్రీనివాసరెడ్డి ముఖ్యంగా మహిళా డాక్టర్లనూ, సమాజంలో మహిళల పాత్రనూ కొనియాడారు. కార్యక్రమంలో ఎఓ రమణమ్మ, మినిస్టరియల్ సిబ్బంది, రజనీకాంత్ దంపతులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాలకు సంబంధించిన మహిళలు పాల్గొన్నారు.

# జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

## జనసేన పార్టీ సీనియర్ నాయకులు, పవన్ కళ్యాణ్ అభిమానుల సంఘ అధ్యక్షుడు టోనీ బాబు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 7)

జనసేన పార్టీ ఆవిర్భవించి మార్చి 14 తేదీ 12 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా పిఠాపురంలో జరిగే జనసేన ఆవిర్భవ దినోత్సవం విజయవంతం చేయాలని జనసేన పార్టీ సీనియర్ నాయకులు ,పవన్ కళ్యాణ్ ని అభిమానులు సంఘ అధ్యక్షుడు టోనీ బాబు తెలిపారు నెల్లూరు జర్నలిస్టు క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన తెలియజేశారు. ఈ పార్టీ ఆవిర్భావ దినోత్సవం నుండి జనసేన కార్యకర్తలు పవన్ కళ్యాణ్ అభిమానులు ఎన్నో సమస్యలు ఎదుర్కొని పార్టీని బలోపేతం చేశారని అన్నారు. మార్చి 14వ తేదీన నెల్లూరు వీఆర్ కళాశాల నుండి దాదాపు 2000 మంది పార్టీ కార్యకర్తలు అభిమానులు ప్రత్యేక వాహనాలు తరలి వెళుతారు. ఈ సందర్భంగా ఈ నెల తొమ్మిదో తేదీ నుండి ఐదు రోజులు పాటు అనేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి, పవన్ కళ్యాణ్ పై చేసిన అను సీత వ్యాఖ్యలకు తగిన మూలం చెల్లించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కార్పొరేటర్‌కు ఎక్కువ ఎమ్మెల్యేకు తక్కువ వ్యాకరించాడన్నారు. ఇప్పటికైనా ప్రజలకు నిలబడి ఎమ్మెల్యేగా ప్రజలకు సమస్యలను తెలుసుకుని అన్ని పరిష్కారాలు ఇతరులను పవన్ కళ్యాణ్‌ను విమర్శించే హక్కు లేదన్నారు. తమ ఆవిర్భావ దినోత్సవం పండుగ లాగా జరుపుకోవాలనుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు ,అభిమానులు పాల్గొన్నారు.

# బీసీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

(షణ్ముఖ వెలుగు, దొరవారిసత్రం, మార్చి 7)



తిరుపతి జిల్లా దొరవారి సత్రం మండలంలో శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం నందు మీటింగ్ హాల్లో ఇంటర్వ్యూలు జరిగాయి. బీసీ కార్పొరేషన్‌లో భాగంగా మొత్తం ఆన్లైన్లో చేసిన 263 మంది అప్లై చేసుకోగా వాళ్లకు శుక్రవారం 180 మంది మాత్రమే హాజరయ్యారు. మండలానికి మొత్తం లోన్ల సంఖ్య 25 మందికి మాత్రమే విభజించడం జరిగింది. దీనికి సంబంధించిన సర్వీస్ బ్యాంకు వారు వచ్చారు. పూలతోట బ్యాంకు మేనేజర్ కిషోర్ రెడ్డి దొరవారిసత్రం కెనరా బ్యాంక్ మేనేజర్ నాయక్ సూళ్లూరుపేట కెనరా బ్యాంకు మేనేజం, ఎంపీడీవో కె గోవర్ధన్, ఏఓ ఇ రఘురామయ్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మహిళ ఆరోగ్యంగా ఉంటే మూడు తరాల వరకు ఆరోగ్యం

## డాక్టర్ చాపల శాంత కుమారి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 7)

ఒక మహిళ ఆరోగ్యంగా ఉంటే మూడు మూడు తరాల వరకు ఆరోగ్యంగా ఉన్నట్లేనని డాక్టర్ చాపల శాంత కుమారి(శ్రీరామ్ హాస్పటల్, ఒంగోలు) అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన




సభలో డాక్టర్ చాపల శాంత కుమారి పాల్గొని మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ మహిళలు సమాజంలో సమానత్వం, హక్కుల కోసం ఒకవైపు పోరాటం జరుగుతున్నది అలాగే ఆరోగ్యం పట్ల కూడా చాలా ఇబ్బందులతో ఎదుర్కొంటున్నారు. ఒక మహిళ ఆరోగ్యంగా ఉంటే మూడు మూడు తరాల వరకు ఆరోగ్యంగా ఉన్నట్లేనని పేర్కొన్నారు. అలాగే సమాజంలో అభివృద్ధి కావాలంటే. ప్రతి మహిళ చదువు చాలా అవసరము, సమాజం కానీ , ఇల్లు కానీ అభివృద్ధి వైపు వెళ్లాలంటే మహిళ చదువు చాలా అవసరమన్నారు. ఈరోజు నూతన విధానాల్లో మహిళ పైన పని ఒత్తిడి కారణాలుగా ఆరోగ్యాన్ని కూడా చాలా నిర్లక్ష్యంతో ఉన్న తోటి విధులు నిర్వహిస్తామన్నారు. అందుకని మహిళకు సమాజంలో హక్కులతో పాటు సంపూర్ణ ఆరోగ్యం కూడా కాపాడుకునే పద్ధతిలో బాధ్యత తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఐద్వా ఒంగోలు నగర కార్యదర్శి జి.ఆదిలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ పీ కల్పన, ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళ ప్రత్యేకంగా వివిధ విభాగాల్లో అతి తక్కువ వేతనాలు చెల్లించి శ్రమదోపిడితోపాటు సమాన పనికి సమాన వేతనాలు అమలు చేయడంలో ఏ ప్రభుత్వం అమలు చేయలేకపోతున్నారు. మహిళ పైన జరిగే దాడుల్ని పూర్తి స్థాయిలో హరికట్టాలని, మహిళకు సమాజంలో సంరక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి టి.మహేష్ , సిఐటియు నగర ఉపాధ్యక్షులు జి.రమేష్, కె శ్రీనివాసరావు,ఎస్ ఎస్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు కళ్యాణి, మున్సిపాలిటీ యూనియన్ నాయకులు కె.సామ్రాజ్యం, టి విజయమ్మ , ఎం .బాబు, లక్ష్మీకాంతం, నరసింహ, ఐద్వా నాయకులు జి కళ్యాణి, ఏ రాజ్యలక్ష్మి ,బి రాజ్యలక్ష్మి ,బి.గోవిందమ్మ, వై.అంజమ్మ ,బి.రంగమ్మ, జి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా మహిళా ఉద్యోగులు క్రీడా పోటీలు





(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మార్చి 7)

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు సందర్భంగా కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ వైద్య విధాన పరిషత్ వైద్యాశాలలో శుక్రవారం మహిళా వైద్య సిబ్బంది మరియు వర్కర్స్ కు వైద్య ఆరోగ్య శాఖ సౌజన్యంతో కెఎస్ ఎం ఎడ్యుకేషనల్ సొసైటీ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించారు.స్థానిక ప్రాంగణంలో జరిగిన క్రీడా పోటీలను మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా నిలవాలన్నారు. మహిళలు దేనిలోనూ వెనుకబడి లేరు అనేది చూపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడం అంటే మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పడం అన్నారు. నిత్యం ఉద్యోగ, కుటుంబ జీవితంతో గడిపే మహిళా ఉద్యోగులకు క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ వెంకట సుబ్బయ్య అన్నారు.అనంతరం మ్యూజికల్ చైర్స్, త్రో బాల్, రన్నింగ్ గేమ్ నిర్వహించారు.మహిళా ఉద్యోగులు క్రీడా పోటీలు లో ఉత్సాహంగా పాల్గన్నారు.గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం విశిష్ట సేవలు అందిస్తున్న మహిళ వైద్యులైన డాక్టర్ సునీత, డాక్టర్ హేమ సుధా, డాక్టర్ యోషిత లను ఘనంగా పూలమాల,శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ సునీత, డాక్టర్ హేమ సుధ, డాక్టర్ యోషిత,ఎరువారి పల్లి సర్పంచ్ వెంకటయ్య, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మంద్రు ప్రవీణ్ కుమార్,కరాటే మాస్టర్ రాజేష్,ఎపిజిఈఎ కనిగిరి యూనిట్ అధ్యక్షులు మంద్రు రమేష్ బాబు మహిళా ఉద్యోగినులు పాల్గొన్నారు.

# చాగల్లులో ధాన్యం కొనుగోలు కేంద్రంపై అవగాహన

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 7)

ఉలవపాడు మండల పరిధిలోని చాగల్లు గ్రామ సచివాలయం పరిధిలో శుక్రవారం ఏర్పాటు చేసినటువంటి ధాన్యం కొనుగోలు కేంద్రం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల తహసిల్దార్ లావణ్య , మండల స్పెషల్ ఆఫీసర్ ఎం. వెంకటేశ్వరరావు,డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ నెల్లూరు, మండల వ్యవసాయ అధికారిని బి .తిరుమల జ్యోతి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తేమశాతాన్ని 17% ఉంటే ప్రతి రైతు ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని కనీస మద్దతు ధర 75 కేజీలు బస్తా 1740గా గవర్నమెంట్ నిర్ణయించడం జరిగింది. గన్ని బ్యాగ్స్, రవాణా, కాటాకూలి మొత్తం గవర్నమెంట్ ఏ భరిస్తుందని తెలియజేయడం జరిగినది. ప్రతి రైతు ఈ క్రాప్ ఈ కేవైసీ చేయించుకుంటేనే ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తమ ధాన్యాన్ని అమ్ముటకు అర్హులని, రైతు ధాన్యం కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్లి గ్రామ వ్యవసాయ సహాయకులు వద్ద తమ ధాన్యం కొనుగోలుకు షెడ్యూల్ తీసుకోవాల్సినదిగా కోరడమైనది. తదుపరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారు తమరు ధాన్యాన్ని కొనుగోలు చేసి మండలానికి ట్యాగ్ అయిన మిల్లులకు పంపించుట జరుగుతుందన్నారు. రైతు అమ్మిన 48 గంటల్లో తమ ఖాతాల్లోకి నగదు జమ అవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారిణి బి.తిరుమల జ్యోతి కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామరైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





# జయవరంలో వంగవీటి మోహనరంగా విగ్రహావిష్కరణ

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 7)

టంగుటూరు మండలం జయవరం గ్రామంలో 9వ తేదీ వంగవీటి మోహనరంగా విగ్రహావిష్కరణలో మండలంలోని కాపు నాయకులు,కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల జేఏసీ అధ్యక్షుడు తాటి యల్లమంద శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

# శక్తిసదన్‌లో మహిళా దినోత్సవ వేడుకలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 7)

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఒంగోలులోని స్థానిక మహిళాభ్యుదయ సమితి కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సంస్థ అధ్యక్షురాలు తేళ్ళ అరుణ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా మహిళా దినోత్సవాన్ని ఒకరోజు ముందుగానే తాము జరుపుతుంటామని, ఈ సంవత్సరం ప్రత్యేకంగా ఈ శక్తిసదన్ సంస్థలో ఆశ్రయం పొందుతున్న మహిళలు, వారి చిన్నారులకు వివిధ రకాలైన పోటీలను నిర్వహించి బహుమతులను అందిస్తున్నామని అన్నారు. వివిధ సమస్యలతో పోరాడుతూ మానసిక క్రుంగుబాటుతో ఉండే మహిళలలో ఆనందాన్ని,ఆత్మ విశ్వాసాన్ని నింపడమే లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహించామని అన్నారు. సభకు ముఖ్య అతిథులుగా నగరంలోని ప్రముఖ వైద్యురాలు చాపల శాంతకుమారి, బొమ్మరిల్లు రాజ్యలక్ష్మి ,ఏపి శాట్స్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీమతి ఎమ్ ప్రత్యూషలు పాల్గొనగా ప్రముఖ కవయిత్రి సింహాద్రి జ్యోతిర్మయి సభాసమన్వయం చేశారు.అన్నిరంగాల్లోనూ వేగంగా పురోభివృద్ధి సాధిస్తున్న మహిళలదే రేపటి భవిష్యత్తు అని,మహిళలు తమకుతాముగా స్వయం అభివృద్ధి సాధిస్తూ పురోగమించాలని వక్తలు ఆకాంక్షించారు. ప్రముఖ అభ్యుదయ గాయకుడు నూకతోటి శరత్ బాబు తాను స్వయంగా రాసిన మహిళా ఓ మహిళా అనే గేయాన్ని ఆలపించారు. కార్యక్రమాన్ని బీరం అరుణ పర్యవేక్షించగా కార్యక్రమంలో డాక్టర్ నూనె అంకమ్మ రావు,హరిశంకర్, మారేపల్లి సూర్యకుమారి,శాంతిలత, చెరుకూరి లక్ష్మి, రాజేశ్వరి, గుంటూరు శ్రీదేవి, కోలా అంజమ్మ,విశ్రాంతమ్మ,నాగమణి, శక్తిసదన్ మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 7)

మండల కేంద్రమైన ఉలవపాడు జీవి ఎస్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి ఎల్ సుధారాణి అధ్యక్షతనలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ వారు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నేలటూరి ధనలక్ష్మి గారు మీడియేటర్, ఫ్యామిలీ అండ్ స్టూడెంట్ కౌన్సిలర్ , గుండాల శ్రీ లక్ష్మి అడ్వకేట్ విచ్చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అడ్వకేట్ ధనలక్ష్మి మహిళ లు సమానత్వాన్ని సాధించడం కోసం ఎంతోమంది కొన్ని వందల సంవత్సరాలుగా కృషి చేయడం వల్ల ప్రస్తుతం మనం అన్ని రంగాలలో సమాన అవకాశాలను పొందుతున్నామని ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహిళల అభ్యున్నతి కోసం చేసిన కృషిని కొనియాడారు. గుండాల శ్రీలక్ష్మి ప్రస్తుత సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న అనేక ఇబ్బందులను వాటి నుంచి చట్టం కల్పించిన రక్షణ మార్గాలను సెక్షన్ల వారీగా విద్యార్థులకు చక్కగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

# వెలుగొండ ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి ప్రకటన చేయాలి

## ఎన్నికల హామీలు నెరవేర్చేందుకు నిధులు కేటాయించాలి
## ప్రజల పక్షం వహించండి
## స్థానిక సమస్యలపై నేటి నుంచి ప్రజా చైతన్య యాత్రలు
## ప్రజా ప్రతినిధులకు సీపీఎం సూచన

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 7)




ప్రకాశం జిల్లా వాసుల ఎన్నికల హామీలు నెరవేర్చేందుకు – ప్రకాశం జిల్లా సమగ్ర అభివృద్ధిపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టమైన ప్రకటన చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలైనా వెలుగొండ ప్రాజెక్ట్, జిల్లా అభివృద్ధిపై దృష్టిలేదని, శనివారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి మార్కాపూరం పర్యటన నేపథ్యంలో ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు నిధుల కేటాయింపులపై స్పష్టమైన ప్రకటన చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్.కె మాబు డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు సుందరయ్య భవన్ లో ఆపార్టీ కార్యదర్శివర్గ సభ్యులు పూనాటి ఆంజనేయులు,జీవి కొండారెడ్డి,కంకణాల ఆంజనేయులు , చీకటి శ్రీనివాసరావు లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాబు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాకు అత్యంత కీలకమైన 24 మండలాల ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించే వెలుగొండ ప్రాజెక్టుపై గత ప్రభుత్వం తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రాజెక్టు పూర్తయిందని జాతికి అంకితం చేస్తున్నట్లు గత ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టిన వైనాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం వెలుగొండ ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేస్తామని రూ 4000 కోట్లు అవసరం అవుతాయని తామే ప్రాజెక్టును పూర్తి చేస్తామని ప్రకటించి, ఈ బడ్జెట్లో కేవలంరూ.359 కోట్ల మాత్రమే కేటాయించటం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. అరకొరగా కేటాయించిన నిధులు చేసిన పనులకే సరిపోతాయని, ఈ కేటాయింపుల ప్రక్రియ మరో 10 ఏళ్ల కైనా ప్రాజెక్ట్ పూర్తి అవుతుందా అన్న సందేహం వస్తుందన్నారు. ఎన్నో ఉద్యమాలు, ఆందోళనల ఫలితంగా ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాగా ప్రకటించిన కేంద్రం ఆ మేరకు నిధులు కేటాయించకపోవటం విచారకరమన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి రూ 10000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నా, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెడచెవిని పెడుతున్నాయని దుయ్యబట్టారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇటువంటి సమస్యలపై 8 తేదీ నుంచి 17వ తేదీ వరకు ప్రజా చైతన్య యాత్రలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ చైతన్య యాత్రలలో జిల్లా స్థాయి నాయకత్వం నుంచి గ్రామస్థాయి కార్యకర్త వరకు గ్రామాల్లో సమస్యల అధ్యయనం చేయడం, సమస్యలపై ప్రజలను చైతన్యం చేస్తామని చెప్పారు. వెలుగొండ ప్రాజెక్టును సత్వరమే పూర్తి చేయాలని, జిల్లా అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఈనెల 20న మార్కాపురం, కనిగిరి ఆర్డీవో కార్యాలయాల వద్ద , జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళనలు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీవి కొండారెడ్డి మాట్లాడుతూ అధికార పార్టీ వివిధ సందర్భాల్లో ప్రకాశం జిల్లా గురించి ప్రస్తావించినప్పటికీ బడ్జెట్లో జిల్లా గురించి ప్రస్థావన లేకపోవటం విచారకరమన్నారు. ఆంధ్ర కేసరి యూనివర్సిటీకి రూ 200 కోట్ల అవసరం కాగా,కేవలం రూ 1 కోటి మాత్రమే కేటాయించారని, పాలేటిపల్లి రిజర్వాయర్ కు రూ 7 కోట్లు అవసరం కాగా కేవలం రూ 10 లక్షల కేటాయించడం ప్రజల్ని చులకన చేసే విధంగా ఉందన్నారు. కాగా సంగమేశ్వరం, ఎయిర్ పోర్ట్, దొనకొండ కారిడార్,రైల్వే లైన్ వంటి అంశాల ఊసే లేదని ప్రజల్ని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చే పాలకవర్గానికి అభివృద్ధిలోనూ మభ్యపెట్టే అలవాటుగా మారిందన్నారు.. ప్రజల పక్షం వహించవలసిన ప్రజా ప్రతినిధులు అభివృద్ధి విషయంలో ముఖం చాటేసే పరిస్థితి ఏర్పడడం విచారకరమన్నారు.జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులతో పాటు విద్య,వైద్యం, సాగునీరు, తాగునీరు వంటి మౌలిక వనరుల కల్పనకు నిధుల విషయమై మంత్రులు, శాసనసభ్యులు ముఖ్యమంత్రితో చర్చించి,జిల్లాకు అవసరమైన నిధులు కేటాయించేందుకు బడ్జెట్ సవరణపై ఒత్తిడి తేవాలని ఆయన సూచించారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ అభివృద్ధిపై జిల్లా వాసులు పెట్టుకున్న ఆశలు బడ్జెట్ ప్రకటనతో ఆవిరయ్యాయన్నారు. ఎన్నికల్లో సూపర్ సిక్స్ వంటి హామీల పథకాల అమలకు అరకొర నిధులు కేటాయించడం తప్ప జిల్లా అభివృద్ధి కనుగుణంగా నిధులు కేటాయించకపోవడం విచారకరమన్నారు. జిల్లాలో వలసలు నిలువరించేందుకు ఏడాదికి 200 రోజులు పని దినాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని, శనగ, మిర్చి, పొగాకు వంటి వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. జిల్లాలో నెలకొన్న సమస్యల పరిష్కారం కొరకు ప్రజలంతా చైతన్యం కావాలని తాము చేపట్టనున్న ఉద్యమానికి ప్రజలంతా సహకరం అందించాలని వారు కోరారు.

# జిల్లా ఏర్పాటు చేస్తానన్న వాగ్దానం మరిచి రావడం శోచనీయం

## రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మార్కాపురం పర్యటన పై
## ఏపీసీసీ అధికార ప్రతినిధి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా



(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 7)

గత ఎన్నికల ప్రచారంలో మార్కాపురం వచ్చిన సందర్భంగా మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేసి మార్కాపురం వస్తానని వాగ్దానం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆ వాగ్దానం మరిచి శనివారం జిల్లాకి రావడం శోఛనీయమని ఏపీసీసీ అధికార ప్రతినిధి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా మండిపడ్డారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో పాల్గొనేందుకు వస్తున్న సీఎం చంద్రబాబు మహిళా దినోత్సవం రోజున మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకానికి అమలు పరుస్తూ ఉత్తర్వులు జారీ చేస్తారా? అని ప్రశ్నించారు. మహిళా శక్తి పథకం కింద అర్హులైన ప్రతి మహిళా అకౌంట్లో నెలకు 15 వందల రూపాయలు వేస్తామని వాగ్దానం చేసిన సీఎం, సూపర్ సిక్స్ పథకాన్ని అమలు చేస్తామని ఈ సభలో ప్రకటిస్తారా? అన్నారు. గత మూడు దశాబ్దాలుగా క్రితం మీరు భూమి పూజ చేసిన వెలుగొండ ప్రాజెక్ట్, ఇప్పటికీ పూర్తి కాలేదు నాలుగు వేల కోట్లు ఇస్తే గాని పూర్తి కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వై.యస్. హయాంలో వెలుగొండ ప్రాజెక్ట్ 70 శాతం పూర్తయింది. ప్రాజెక్ట్ నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులు అల్లాడిపోతున్నారు. ప్రాజెక్ట్ నిర్వాసితుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందన్నారు. గత ప్రభుత్వ హయాంలో 70 శాతం పూర్తయిన మార్కాపురం మెడికల్ కళాశాలను పీపీపీ విధానంలో నారాయణ మెడికల్ కళాశాలకు ధార దత్తం చేయకుండా, ప్రభుత్వ నిధులతో కళాశాల నిర్మాణాన్ని పూర్తిచేసి వెనుకబడిన ప్రాంతమైన పశ్చిమ ప్రకాశంకు మేలు చేకూరుస్తారా? అని డిమాండ్ చేశారు. జిల్లాలో జరుగుతున్న భూ కబ్జాలు, రేషన్ మాఫియా, గ్రావెల్ మాఫియా పై, , మద్యం ,ఇసుక మాఫియా పై చర్యలు గైకొంటారా? అన్ని ప్రశ్నించారు. మీ ప్రభుత్వ హయాంలో నిర్మాణం తలపెట్టిన దర్శి అంతర్జాతీయ డ్రైవింగ్ స్కూల్ నిర్మాణానికి నిధులు కేటాయించి పని ప్రారంభిస్తారా? అని అడిగారు. జగన్ ప్రభుత్వ హయాంలో మూతబడిన జిల్లా పాల కేంద్రాన్ని తెరిపిస్తారా? , అబ్దుల్ కలాం పేరుతో నిర్మించ తలపెట్టిన ట్రిబుల్ ఐటీ కళాశాల, తమరు భూమి పూజ చేసిన పామూరు మండలం దూబగుంటలోనే! నిర్మిస్తారా?, అదేవిదంగా దొనకొండ ఇండస్ట్రియల్ కారిడార్, పామూరు నింజ్‌కు మోక్షం ఎప్పుడు? అన్ని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో మార్కాపురం నియోజకవర్గంలో మార్కాపురం, పొదిలి జిల్లాలోని ఇతర ప్రాంతాలలో ప్రభుత్వ భూముల కబ్జా , పేదల భూముల స్వహా పై సిట్ ఏర్పాటు చేసి చర్యలు ఏమైనా తీసుకుంటారా? జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా ప్రశ్నించారు.



# వైయస్సార్ విగ్రహానికి టీడీపీ జెండాలు కడతారా....!

## వైయస్సార్‌ని అవమానిస్తే చూస్తూ ఊరుకోం
## ఘటనకు పాల్పడిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి
## లేకుంటే ఇటువంటి దాడులే పునరావృతమవుతాయి
## మీడియా సమావేశంలో హెచ్చరించిన
## వైసీపీ ఒంగోలు పార్లమెంటు ఇంచార్జ్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 7)

మహానేత, ఆరోగ్యశ్రీ ప్రదాత వై.యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు అవమానం చేస్తే చూస్తూ ఊరుకోమని వైసిపి ఒంగోలు పార్లమెంటు ఇంచార్జ్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి టిడిపి శ్రేణులపై ధ్వజమెత్తారు. ఒంగోలులోని వైసీపీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చెవిరెడ్డి మాట్లాడుతూ ఒంగోలులో టిడిపి నాయకుల ఆధిపత్య పోరులో భాగంగా టిడిపి శ్రేణులు వైయస్సార్ విగ్రహానికి తెలుగు దేశం జెండాలు కట్టడం హేయమైన చర్య అన్నారు. వైయస్సార్‌ని పేదలు దైవంలా చూస్తారని, పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని ఆరోగ్యశ్రీ ద్వారా అందించాలని, పేదలకు ఉన్నత విద్యను అందించేందుకు ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని తెచ్చారని, అటువంటి వ్యక్తి అంటే అందరికీ గౌరవం అని పేర్కొన్నారు. వైసీపీ కార్యకర్తలు టిడిపి కార్యాలయంపై, ఎన్టీఆర్ విగ్రహాలపై దాడులు చేస్తే ఊరుకుం టారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇప్పటికి వైసిపి బలంగా ఉందన్నారు. అబద్దాల హామీలతో, ఈవీఎంలను అడ్డుపెట్టుకొని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందని ప్రజలు అనుకుంటున్నట్లు పేర్కొన్నారు. పార్టీ నుండి ఎవరు బయటకు వెళ్లిన పార్టీకి వచ్చిన నష్టం ఏమీ లేదన్నారు. జగన్ 16 నెలలు జైలు జీవితం నుండి బయటకు వచ్చిన తర్వాత పార్టీని మరింత బలోపేతం చేసి అధికారంలోకి తెచ్చిన వ్యక్తి అన్నారు. జైలులు, అక్రమ కేసులు పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకు రావటానికి అడ్డంకులు కావన్నారు. ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన తనకు మూడున్నర లక్షలకు పైగా ఓట్లు వచ్చాయి అంటే పార్టీ ఎంత బలంగా ఉందో అర్థమవుతుందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు పర్యటనపై విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం 90 శాతానికి పైగా పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు పనులను వైయస్ రాజశేఖర్ రెడ్డి, వైయస్ జగన్ పూర్తి చేశారని, కేవలం 10 శాతం పనులకు కూడా నిధులు కేటాయించలేని స్థితిలో కూటమి ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. వైసీపీ కార్యకర్తలపై, నాయకులపై తప్పుడు కేసులు పెడితే చూస్తూ ఊరుకోమని, తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. మీడియా సమావేశంలో వైసిపి ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ చుండూరి రవిబాబు, బత్తుల బ్రహ్మానంద రెడ్డి, కటారి శంకర్,దుంపా రవణమ్మ, బొట్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com